17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 14 నవంబర్ 2024 | పేజీలు 17

## శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలకు
# ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో ఈనెల 23న జరిగే శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలలో పాల్గొనాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శ్రీ సత్య సాయి ట్రస్టు సభ్యులు



రత్నాకర్ కోరారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డిలతో కలసి రత్నాకర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తోపాటు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. 2025లో నవంబర్‌లో జరిగే సత్యసాయి శతాబ్ది జయంతి వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర పండుగలా గుర్తించి నిర్వహిస్తామని, ఆ కార్యక్రమానికి

మిగతా 2లో

# భూమ్ భూమ్.. భూ మాయ!!

- ధనార్జనే ధ్యేయంగా అనంతలో ఎన్‌క్లేవ్ ఏర్పాటుకు శ్రీకారం
- మాస్టర్ ప్లాన్ రోడ్లు, నగరపాలక గిఫ్ట్ స్థలం కలిపేస్తూ మోసానికి సన్నద్ధం
- ఇల్లు లేని మధ్యతరగతి ప్రజానీకమే టార్గెట్

ఇది అనంత బస్టాండ్ సమీపంలో బాలాజీ ఎన్‌క్లేవ్ బాగోతం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** పక్కా మోసం . వారిది కాని స్థలంలో దాదాపు 200 కోట్లు సంపాదించాలనే లక్ష్యంతో అనంత నగర కేంద్రంగా బస్టాండ్ సమీపంలో ఓ ఎన్క్లేవ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారనీ అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ భూమ్ భూమ్ మాయలో ధనార్జనే ధ్యేయంగా ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు, ఓ బిల్డర్ తో చేతులు కలిపి ఓ ఇద్దరు ప్రజాప్రతినిధుల అండదండలతో ఏకంగా మాస్టర్ ప్లాన్ రోడ్లను, నగరపాలక సంస్థకు ఇవ్వాల్సిన గిఫ్ట్ స్థలాన్ని



అనంత నగరపాలక సంస్థకు గిఫ్ట్ డీడ్ కింద సమర్పించాల్సిన ఆ స్థలం ఇదే ?? 154/3లోని ఆ స్థలం ఇదే.



సైతం కలిపేసుకుని బహుళ భవంతి నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిసింది. ఇల్లు లేని మధ్యతరగతి కుటుంబాలే లక్ష్యంగా అనంత బస్టాండ్ సమీపంలో ఈ ఎన్క్లేవ్ ఏర్పాటుకు అతిధులే ఆహ్వానంగా అక్రమ సంపాదన ఆర్జనకు శ్రీకారం చుట్టారని తెలిసింది. ఇది అనంత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు అవుతున్న బాలాజీ ఎన్క్లేవ్ బాగోతం ఇలా అనంతనగరంలోని బస్టాండ్ ఎదురుగా సెంటర్ పార్క్ స్థలం అనుకొని సర్వే నెంబర్ 153/1, 154/3 లోని దాదాపు 1.74 ఎకరాల్లో రూ, 200 కోట్లు సంపాదనే లక్ష్యంగా ఓ బహుళ భవంతి అదే అదే ఓ ఎన్క్లేవ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిసింది. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ స్థలం కోర్టు వివాదంలో ఉందని , నిజమైన భూ యాజమానులు మ్యాన్యువల్ ఈ సి, ఆర్ హెచ్ కాపీలోను కూడేరు కు చెందిన షేక్ హుస్సేన్ సాబ్ పేరు కనిపిస్తోంది. ఇదే కాదు రెవెన్యూ రికార్డులోను ఆయన పేరే వినిపిస్తోంది. ఇంత ఉన్న పక్క ఆధారాలతో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ రికార్డులు చెబుతున్నా కొందరు అతిధులే ఆహ్వానంగా రూ కోట్లు సంపాదించాలనే ఆలోచనతో. ఈ ఎన్క్లేవ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిసింది. ఏ విధంగా తీసుకున్న

మిగతా 2లో

## ప్రభుత్వ పథకాల లక్ష్యాలను
# వంద శాతం పూర్తి చేయాలి

- అర్హత కలిగిన పేదవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద లబ్ధి చేకూర్చాలి
- జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన మెగా బ్యాంక్ లోన్ మేళా - 2024 (బ్యాంకు రుణ వితరణ కార్యక్రమం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన పేదవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద లబ్ధి చేకూర్చాలన్నారు. కొత్తగా ఏదైనా పథకం మొదలు పెడుతుంటే భూమి, డబ్బు ఉండి వ్యాపారం పెంచుకోవాలనుకుంటున్న వారి దగ్గరికి వెళ్లి బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాకాకుండా పేదలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, రైతులకు వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడేలా వారికి కావాల్సిన ఆర్థిక సహాయం పొందాలంటే ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటారని తమకు ఫీడ్ బ్యాక్ వచ్చిందన్నారు.



ఇప్పటికే మొదలైన కేంద్ర ప్రభుత్వ పథకాలు, మొదలవతునున్న రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద బ్యాంకర్లు, జిల్లా అధికారులు లబ్ధిదారులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఆయా పథకాల కింద లబ్ధి ఎలా పొందాలి అనేది తెలియజేయాలని, లబ్ధిదారులు నేరుగా బ్యాంకులకు రావాలని, మేనేజర్ తో మాట్లాడాలని, ఎలాంటి భయపడాల్సిన అవసరం లేదని తెలియజేయాలన్నారు.

మిగతా 2లో

# నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్ :** నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో డ్వామా, పంచాయతీరాజ్ ,పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీఈ లు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి పనులకు సంబంధించిన పర్యవేక్షణ చేపట్టాలన్నారు. పుట్టపర్తి, మడకశిరి క్లస్టర్లు, పంచాయతీరాజ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి, ఆమడగూరు, నల్లమాడ మండలాల్లో టెండర్ ఖరారు పనుల పురోగతి శూన్యం అని, పురోగతిని మెరుగుపరచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో మడకశిర,పుట్టపర్తి డివిజన్ లు చాలా వెనకబడి ఉన్నాయని, వాటిని పురోగతిలోకి తీసుకురావాలన్నారు. సిమెంటు రహదారుల నిర్మాణంలో నాణ్యత ఉండాలని, నాణ్యత లేని రహదారులు నిర్మించినట్టు నా దృష్టికి వస్తే సంబంధిత ఇంజనీరు నుంచి రికవరీ చేయడం జరుగుతుందన్నారు. బిటి రహదారులు 21 కి.మీ పనులు మంజూరయ్యాయని, 0.5 కి.మీ పనులు జరిగాయని, మంజూరైన పనులన్నీ పూర్తి



చేయాలన్నారు. పరిగి, గోరంట్ల, చిలమత్తూరు మండలాలల్లో కాంపౌండ్ వాట్స్ పనుల పురోగతి శూన్యం అని, మీ డివిజన్ స్థాయిలో అన్ని పంచాయతీరాజ్ పనులకు డిఇ లు బాధ్యులు అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్, హార్టికల్చర్ ప్లాంటేషన్ పెండింగ్ పనులను పూర్తి చేయాలని పీడీ కి సూచించారు. ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని, మొక్కలు నాటేందుకు కూలీల ద్వారా రైతుల పొలాల్లో పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 15 నుంచి 26 వరకు జన్ జాతీయ గౌరవ్ దివస్ ఉత్సవాలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 15 నుండి 26 వరకు జన్ జాతీయ గౌరవ్ దివస్ ఉత్సవాలలో భాగంగా " దర్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం కింద జిల్లాలో ఎంపిక చేయబడిన మూడు మండలాల్లో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శింగనమల మండలంలోని నాగుల గుడ్డం తాండా, గుంతకల్లు మండలంలోని గుండాల తాండ, వజ్రకరూరు మండలంలోని వెంకటం పల్లి చిన్నతండ, పెద్ద తాండ గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాస్థాయి జెన్ జాతీయ గౌరవ్ దివస్ ఉత్సవాలు 15న ఉదయం 10:30 గంటలకు రెవెన్యూ భవన్ లో బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# హెచ్ఎల్‌సి కెనాల్‌లో పడి వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని హెచ్ ఎల్ సి కెనాల్ లో పడి నగరంలోని బుడ్డప నగర్ కు చెందిన ధనుంజయ (31) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. తన స్నేహితులు హర్ష, ప్రకాష్, అస్లాం, రియాజ్ లతో కలిసి మంగళవారం రాత్రి మద్యం సేవించేందుకు నగర శివారులోని హెచ్ ఎల్ సి కెనాల్ వద్దకు వెళ్లాడు. అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా ప్రమాదవశాత్తు కెనాల్ లోకి పడిపోవడంతో వారి తోటి స్నేహితులు డయల్ 100 కు సమాచారం అందించారు. తమ స్నేహితుడు కాలువలో పడిపోయినట్లు సమాచారాన్ని అందజేయగా వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. దీంతో బుధవారం ఉదయం మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ అంశానికి సంబంధించి వారి కుటుంబ సభ్యులు వారి స్నేహితులు అతనిని హత్య చేశారంటూ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో నాలుగవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పేదలందరికీ ఇళ్లు నిర్మించాలి

**– ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్**



పామిడి, మేజర్ న్యూస్ : పేదలందరికీ ఇళు నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 18న గ్రామ, వార్డు సచివాలయాల ముందు పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఆందోళన చేపట్టినట్లు వారు తెలిపారు. సీపీఐ గుంతకల్లు నియోజకవర్గం సహాయ కార్యదర్శి కే రహీం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని వీకేఆదినారాయణరెడ్డి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల ముందు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణంకు రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. పట్టణం లో విలువైన ప్రభుత్వ భూములున్నాయన్నారు. వాటిపై భూ మాఫియా కన్ను పడిందన్నారు. ఆ భూములను కాపాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు సూర్యనారాయణ, ఓంకార్, చౌడప్ప, ఈశ్వరయ్య, సారాంబి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభను జయప్రదం చేయండి..

పుట్టపర్తి మేజర్ న్యూస్: ఈనెల 16వ తేదీ జిల్లా కేంద్రమైన అనంతపురంలో జరిగే ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభను జయప్రదం చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు బేకరీ గంగాధర్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమాన్ని జాతి కోసం నడిపి షెడ్యూల్ కులాల వర్గీకరణ సార్థకం అవుతున్న సందర్భంగా అనంతపురంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పాల్గొంటారని, సత్యసాయి జిల్లాలోని ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యావంతులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# భూమ్ భూమ్.. భూ మాయ!!

మొదటి పేజీ తరువాయి



నగరపాలక సంస్థకు స్థానికంగా ఉన్న పలువురు బాధితుల ఫిర్యాదు

ఏ రికార్డు పరంగా తీసుకున్న కేవలం ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా ఈ బహుళ భవంతి నిర్మాణాలు సాగుతున్నాయని సమాచారం. భో "మాయ బస్టాండ్ సమీపంలోనీ సెంట్రల్ పార్క్ స్థలానికి ఆనుకొని ఏర్పాటు అవుతున్న ఆ ఎన్క్లేవ్ లో మొత్తం భూమి పైనే కొందరు ఇప్పటికే కోర్టు ను ఆశ్రయించారనీ తెలిసింది ఇదే కాక ఓల్డ్ మాస్టర్ ప్లాన్ లోని ఇన్సైడ్ రోడ్స్ 30 అడుగుల మూడు రోడ్లు కొత్త మాస్టర్ ప్లాన్ అంటూ దాదాపు 60 సెంట్లు మాయం చేసీ వారిలో కలిపేసుకున్నారు. ఇదే కాక అనంత నగరపాలక సంస్థకు గిఫ్ట్ డీడ్ కింద సమర్పించిన సర్వేనెంబర్ 154/3 లోని 20 సెంట్లు కూడా వారి ఎన్క్లేవ్ కు కలిపేసుకున్నారు. ఇలా మొత్తంగా దాదాపు 80 సెంట్లు బో" మాయ చేసారు. ఆ మూడు రోడ్లు మాస్టర్ ప్లాన్ ప్రకారం ఎక్కడినుండి ఎక్కడికి పోవాలంటే వేణుగోపాల్ నగర్ రోడ్డు ఎన్టీఆర్ మార్గం నుండి మయూరి హెూటల్ వెనకవైపుకి రాజహంస దగ్గర నుంచి స్థానిక సచివాలయం వరకు వెళ్లాల్సిన ఆ మూడు రోడ్లు వీరి ఎన్క్లేవ్ లో కలిపేసుకున్నారు పలువురు స్థానికులు కలెక్టర్ కు కమిషనర్ కు ఫిర్యాదు మరువంకకు అనుకొని సెంట్రల్ పార్క్ సమీపంలో ఏర్పాటు అవుతున్న ఈ బాలాజీ ఎన్క్లేవ్ ఓ పెద్ద భూమాయగా తయారైందని , మాస్టర్ ప్లాన్ రోడ్లను కూడా మార్చేసి, నగరపాలక సంస్థకు గిఫ్టీడ్ రూపంలో సమర్పించాల్సిన స్థలాన్ని సైతం కలిపేసుకుని యదేచ్చగా ఓ ఇద్దరు ప్రజాప్రతినిధుల పేర్లు చెబుతూ నిర్మాణాలు చేస్తుండడం తీవ్ర విమర్శలకు తావిచ్చేలా ఉంది. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ కు, కమిషనర్ కు సైతం పలువురు స్థానికంగా ఉన్న బాధితులు ఫిర్యాదు కూడా చేయడం విశేషం. మరో కథనంలో ఏంది ఈ ఎన్క్లేవ్ పరిస్థితి, దీనిలోని ప్లాట్స్ కొనుగోలు చేస్తే జరిగే అన్యాయం, దీని వెనక ఉండి పార్టీ ముసుగు వేసుకొని ముందుకు నడిపిస్తున్న ఆ విజయుడు ఎవరు, ఆయనకు ఎవరెవరు ప్రజాప్రతినిధులు అండగా ఉన్నారు వారెవరు, ఎవరిని మోసం చేయాలనే లక్ష్యంతో ఈ నిర్మాణాలు సాగుతున్నాయి అన్నది మరో కథనంలో మేజర్ న్యూస్ వివరించే ప్రయత్నం చేస్తుంది.



2020లోనే అహుడా అధికారులు తిరస్కరించిన ఈ ఎన్క్లేవ్ నిర్మాణ అనుమతి ఫైల్



.ఓల్డ్ మాస్టర్ ప్లాన్ లోని ఇన్సైడ్ రోడ్స్ మార్చేసి దాదాపు 60 సెంట్లు మాయం ఇలా...ఆ రోడ్లు వేణుగోపాల్ నగర్ రోడ్డు ఎన్టీఆర్ మార్గం నుండి మయూరి హెూటల్ బ్యాక్ సైడ్ – రాజహంస దగ్గర ఉన్న సచివాలయం వరకు ఇలా..

# ప్రభుత్వ పథకాల లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలి..

మొదటి పేజీ తరువాయి

బ్యాంకుల పద్ధతిని అందరూ పాటించాలని, ఇందులో ఉన్న అపోహలు, భయం, గందరగోళం దూరం చేయాలని మెగా బ్యాంక్ లోన్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని, ఆయా పథకాల కింద ఎక్కువ మంది లబ్ధిదారులు లబ్ధి పొందాలని, ఎక్కువ డిమాండ్ ఉన్న కొన్ని పథకాలు లక్ష్యాన్ని మరింత పెంచుకొని, క్షేత్రస్థాయిలో గ్రామస్థాయి అధికారులు లబ్ధిదారులను వెతికి ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చాలన్నారు. ఆర్థిక స్థోమత లేని వారికి స్థోమత తీసుకురావాలని, ఉద్యోగానికి, సేవకి ఎంతో తేడా ఉందని, ప్రతి అధికారులు, బ్యాంకర్లు ఎంతవరకు ప్రజలకు సేవ చేస్తున్నారో చూసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలనుకునేవాళ్ళు జిల్లాలో చాలామంది ఉన్నారని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని, ఇది మంచి అవకాశం అన్నారు. అనంతరం వివిధ పథకాలకు సంబంధించి రుణ వితరణ పత్రాలను లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎల్డిఎం నర్సింగరావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జిఎం.శ్రీధర్, ఉద్యాన శాఖ డిడి నరసింహారావు, చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరెడ్డి, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, బ్యాంకర్లు, పారిశ్రామికవేత్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం..

మొదటి పేజీ తరువాయి

పుట్టపర్తికి తప్పకుండా హాజరవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

ప్రభుత్వం తరఫున తగిన ఏర్పాట్లు చేసే విధంగా జిల్లా యంత్రాంగంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని సత్యసాయి ట్రస్టు సభ్యుడు రత్నాకర్ కు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి సత్యసాయిబాబా జన్మదిన వేడుకలకు హాజరుకావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర, సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆర్జే రత్నాకర్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు కోరారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఐసిఐ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ గంప నాగేశ్వరరావు ఆశీస్సులతో ఐసిఐ గుంతకల్లు క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ సందర్భంగా ఐసిఐ గుంతకల్లు అధ్యక్షురాలు డాక్టర్ పత్రి హిమబిందు గుంతకల్లు పట్టణంలోని తిలక్ నగర్ నందు గల శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాథమిక పాఠశాలలో బాల బాలికలకు స్వాతంత్ర సమరయోధుల గురించి తెలియజేసి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె సురేష్, కోశాధికారి ప్రశాంతి, సభ్యులు రాంబాబు 15వ వార్డు కౌన్సిలర్ ఆంజనేయులు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు కాశీనాథ్ మరియు ఉపాధ్యాయులు, బాలబాలికలు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థులు కంప్యూటర్ వితరణ




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక ఉన్నత పాఠశాల (1995–1996) సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాల కుబడి రుణం తీర్చుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా బుధవా రం ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ మరియు ఎంఈఓ మల్లారెడ్డికు రూ.45000లు విలువగల మానిటర్, సిపియు, ప్రింటర్, మౌస్, కీబోర్డ్ మొదలగునవి అందించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ చైర్మన్ రుద్రయ్య పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు గంగాధర్, బాలాజీ, ప్రకాష్, శివ, అల్లా ప్రకాష్, శైలజ, ఉమామహేశ్వరి, తిమ్మారెడ్డి,హరి, వెంకటరాముడు, అర్జున్, రాఘవేంద్ర మొదలగు విద్యార్థులు పాఠశాలకు కంప్యూటర్ పరికరాలను అందించారు.

## అర్హులను ఆర్పీగా నియమించాలి

-మునిసిపల్ ఆఫీసు ఎదుట మహిళలు ధర్నా



**గుత్తి, మేజర్ న్యూస్ :** మునిసిపల్ పరిధిలోని 19వ వార్డులోని మహిళా సంఘాలకు అర్హులైన వారినే ఆర్పీ గా నియమించాలని బుధవారం మహిళలు మునిసిపల్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా 19వ వార్డు మహిళలు సుమారు 50మందికి పైగా వచ్చి అందోళన చేశారు. అనంతరం ప్రస్తుతం ఇంచార్జి గా కొనసాగుతున్న ఆర్పీని తొలగించి ఏలాంటి అనుభవం అర్హత లేని వారిని ఆర్పీగా నియమించడం ఎంత వరకు సబబు అని పేర్కొన్నారు. అధికారులు డబ్బులకు కక్కుర్తి పడి అనర్హులను నియమిస్తుండటంతో అధికారులపై మండిపడ్డారు. సంఘంలో ఎన్నో సంవత్సరాలుగా అనుభవం ఉన్న మహిళలు ఉన్నారని అలాంటి వారిని గుర్తించి ఆర్పీ గా నియమించాలని వారు డిమాండ్ చేశారు.

## రాయితీ వేరుశనగ పంపిణీ



**కూడేరు, మేజర్ న్యూస్ :** వర్షాభావం వల్ల వేరుశనగ వేయని మండల రైతులకు వ్యవసాయశాఖ ద్వారా రాయితీ పై రబీ 2024–25 సీజన్ వేరుశెనగ విత్తన పంపిణీని బుధవారం వ్యవసాయ శాఖ ద్వారా కూడేరు రైతు సేవాకేంద్రం నందు రాయితీ వేరుశెనగ విత్తన పంపిణీని కూడేరు గ్రామపంచాయతీ సర్పంచి లలితమ్మ, మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, మండల అభివృద్ధి అధికారి కుళ్ళాయి స్వామి ఆధ్వర్యంలో పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జయప్ప, శ్రీధర్ నాయుడు, బొమ్మయ్య, వెంకటేసులు, భీమా, శకుంతలమ్మ, వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏఈఓ శైలజ, విహెచ్ఏ సాజియ మరియు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# రైతులు వాతావరణ బీమా సద్వినియోగం చేసుకోండి

**ఉరవకొండ ఉద్యాన శాఖ అధికారి నెట్టికంటయ్య**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రబీ సీజన్లో భాగంగా ఉద్యాన పంటలు (టమోటా, మామిడి) సాగు చేసిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన వాతావరణ బీమా సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి నెట్టికంటయ్య తెలిపారు. స్థానిక ఉద్యాన శాఖ కార్యాలయంలో నెట్టికంటయ్య అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ మండల కోఆర్డినేటర్ శ్రీనివాసులతో కలిసి సంబంధిత భీమా వివరాలు వెల్లడించారు. రబీ లో మామిడి, టమోటా సాగు చేసిన రైతులు వాతావరణ బీమాకు అర్హులని తెలిపారు. మామిడి సాగు చేసిన రైతులు ఎకరాకు రూ 1650 చొప్పున, టమోటా సాగు చేసిన రైతులు రూ 1600 ల ప్రీమియం 2024 నవంబర్ 15 నుంచి 2024 డిసెంబర్ 15 లోపు చెల్లించే వసూలు బాటు ఉందన్నారు. భీమా ప్రీమియం బ్యాంకులు, కామన్ సర్వీస్ సెంటర్, మీసేవ ద్వారా చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఆధార్ కు అనుసంధానించిన బ్యాంక్ పాసు పుస్తకముతో పాటు సాగు ధ్రువీకరణ పత్రము అందజేయాలని తెలిపారు. ఎకరాకు మామిడి పంటకు రూ.33 వేలు, ఎకరా టమోటా పంటకు రూ 32 వేలు చొప్పున బీమా పరిహారం దక్కుతుందన్నారు. అకాల వర్షాలతో పాటు అధిక వర్షపాతానికి 2024 నవంబర్ 1 నుంచి 2025 జనవరి 31 లోపు పంట నష్టపోతే భీమ వర్తిస్తుందన్నారు. చీడపీడలు, వాతావరణం ( ముసురు, తేమ ) వలన 2024 నవంబర్ 1 నుంచి 2025 ఫిబ్రవరి 28 మధ్యకాలంలో పంటలు దెబ్బతింటే వాతావరణ బీమా పొందేందుకు అర్హత ఉంటుందన్నారు. అదేవిధంగా 2025 ఫిబ్రవరి 1 నుంచి 2025 ఏప్రిల్ 30 లోపు అధిక ఉష్ణోగ్రతతో టమోటా, మామిడి పంటల దిగుబడి కోల్పోతే వాతావరణ బీమా ద్వారా ప్రీమియం పొందే వెసులుబాటు ఉంటుందని ఉద్యాన అధికారి నెట్టికంటయ్య తెలిపారు.

## మొబైల్లోనే టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవచ్చు

-కూడేరు సర్పంచ్ లలితమ్మ



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో బుధవారం కూడేరు సర్పంచ్ లలితమ్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024– 26 ప్రారంభమైన 17 రోజుల్లోనే 25 లక్షల సభ్యత్వాలు నమోదు అయ్యాయని రోజుకు సుమారు లక్షన్నర సభ్యత్వాలు నమోదు అవుతున్నాయని కార్యకర్తలకు ఇదివరకు ఉన్న రెండు లక్షల ప్రమాదభీమాను ఈసారి ఐదు లక్షలకు పెంచారు అని తెలిపారు. ఇక నుంచి పార్టీ సభ్యత్వ నమోదు మొబైల్ మరియు కంప్యూటర్ ద్వారా త్వరగా చేసుకోవచ్చు అని తెలిపారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ, పయ్యావుల సీనప్ప ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు.

## మెడిసన్లో 4వ ర్యాంక్ సాధించిన చల్లా నివేదిత చౌదరి



**కణేకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ గ్రహీత చల్ల కిషోర్ చౌదరి కుమార్తె చల్లా నివేదిత చౌదరి రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించింది. వినియోగదారుల సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు సీనియర్ పొలిటిషిన్ చల్లా రాజశేఖర్ చౌదరి మనువరాలు చల్ల నివేదిత చౌదరి మొదటి సంవత్సరం బ్యాచులర్ ఆఫ్ డెంటల్ సర్జరీ పరీక్షలు లో రాష్ట్ర స్థాయి 4స్థానం లో డిస్టెన్షన్ లో 80 శాతం మార్కులు సాధించడంతో వారి ఇంటిలో పండగ వాతావరణం నెలకొంది. అమ్మాయి కి వారి తల్లి తండ్రులు రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కిషోర్ చౌదరి, సెలిన చౌదరి, అత్త విద్యుల్లత, పెద్దనాన్న కిరణ్ చౌదరి, వినయ, శ్రేయోభిలాషులు జెర్నలిస్ట్ లింగప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఓబుళరాజు, రోజ్జీ,మురళి, నారాయణ, మల్లి, నవీన్ నిశ్చల్, పాస్టర్ డి, ఎన్, పాల్, ఇసయ్య, స్వరూప్, అర్డర్ తదితరులు కేక్, పూతరేకులు తినిపించారు, అమ్మాయి కి అభినందనలు తెలిపారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**కణేకల్లు, మేజర్ న్యూస్ :** శాఖా గ్రంథాలయం కణేకల్లు నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నేటి నుండి 20వ తేది వరకు జరుగుతాయి గ్రంథాలయ అధికారి పొన్నూరు స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 14వ తేది బాలల దినోత్సవం, 15వ తేది పుస్తక పఠనం 16వ తేది గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుట, 17వ తేది కవి సమ్మేళన 18వ తేది విద్యార్థి విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించడం 19వ తేది మహిళా దినోత్సవం, 20వ తేది చదవడం మాకి ఇష్టం వారోత్సవాలు ముగింపు వేడుకలు జరుగుతాయని వన్నూరు స్వామి తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రజలు మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ విఘ్నేశ్వర ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా నాలుగు రోజులుగా పూజా కార్యక్రమాలు వేద పండితులు నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రాంగణంలో శ్రీ వినాయకుని విగ్రహం పెట్టి విగ్రహం ముందర నాలుగు రోజుల నుంచి హోమాలు, పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం ధ్వజస్తంభప్రతిష్ఠ వైభవంగా బుధవారం నిర్వహించడంతో, చివరి రోజున వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లో ఉంచి పురవీధుల గుండా భక్తుల నడుమ మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించి మాంగోటి చెరువులో వినాయక విగ్రహాన్నినిమజ్జన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం అరవకూరు గ్రామంలో గల హనుమాపురం మారెమ్మ దేవతకు కార్తీక్ మాసం పురస్కరించుకొని గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతకు నూతన తాళిబొట్టు పట్టు వస్త్రాలు సమర్పించి పుష్పాలతో అభిషేకాలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అరవకూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు శ్రీ సాయి విద్యానికేతన్ విద్యార్థిని ఎంపిక..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థిని జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ అండర్ 17 విభాగానికి ఎంపికైంది. అనంతపురం జిల్లాలోని స్థానిక అశోక్ నగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని రంగిశెట్టి మనస్విని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాళ్ళు నిర్వహించిన అండర్ 17 టేబుల్ టెన్నిస్ విభాగంలో రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈనెల 17 నుంచి 21 వరకు డ యు అండ్ డామన్ లో జరుగు జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనందుకు పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ కుసుమ పుల్లారెడ్డి ప్రిన్సిపాల్ రఘునాథ్ రెడ్డి డైరెక్టర్ రామకృష్ణారెడ్డి వ్యాయామ ఉపాధ్యాయుడు కేశవరెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మా పాఠశాలకు మీ తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అభినందించారు.

## మలపనగుడిలో ఆంజనేయ స్వామి ధ్వజస్తంభం ప్రతిష్టాపన



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :మండలం లోని మలపానగుడి గ్రామం లో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభ, ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ మండల కన్వీనర్ ఎం. వన్నూరు స్వామి హాజరై ముందుగ ఆలయంలో స్వామీ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని ర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బోయ రాజు, బోయ దుర్గేష్, మారన్న, వన్నూరప్ప వారి నూతన గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోయ గౌసిద్ధ, రవి గౌడ, రాఘవేంద్ర, గోవర్ధన్ దేవన్న, సిద్దయ్య, సుగులప్ప మారేష్ , బెస్త తిప్పే స్వామి, వన్నూరు స్వామి, ఆంజనేయ, నారాయణ, బోయ తిప్పేస్వామి, బోయ సన్నా హనుమంత, హెచ్ తిప్పేస్వామి, హులుగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## షూరిటీ లేకుండా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

### - జిల్లా కలెక్టర్‌కు ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు స్వయం ఉపాధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే సబ్సిడీ రుణాలను ఎలాంటి షూరిటీ లేకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పీఎం రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ని రెవెన్యూ భవన్ లో నిర్వహించిన మెగా లోన్ కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎం రామాంజనేయులు మాట్లాడుతూ ఎంతోమంది చదువుకొని ఉద్యోగాలు రాక స్వయం ఉపాధి కోసం వివిధ వ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంకులకు వెళ్లి రుణం అడిగితే, మార్ట్ గేజ్ అడుగుతున్నారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు రుణాలు మంజూరు కాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ సబ్సిడీ రుణాల మంజూరులో ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా మంజూరు చేయాలని ఎల్ డి ఎంను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహాశక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డబ్బే రవి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర యువసేన అధ్యక్షులు మహానంది ,మల్లికార్జున, మల్లి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతపురం జిల్లా ఇన్చార్జ్. వైయస్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిందు సేద్యం పరికరాలకు రైతు వాటాను కట్టించాలి



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో బిందు సేద్యం పరికరాలకు సంబంధించి రైతు వాటాను కట్టించాలని ఏపీఎంఐపి పిడి సుదర్శన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని తన కార్యాలయంలో మైనర్ ఇరిగేషన్ జిల్లా కోఆర్డినేటర్లతో పిడి సమావేశం నిర్వహించారు. జిల్లాలో 30,000 హెక్టార్లకు సంబంధించి పరికరాలకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని, జిల్లాలోని అన్ని ప్రాంతాలకు చెందిన 39 వేల మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. పరికరాల కోసం దరఖాస్తులు చేసుకున్న రైతులతో ఎమ్ఐ జిల్లా కోఆర్డినేటర్లు రైతు వాటాను కట్టించాలన్నారు. ఐదు ఎకరాల లోపు కల చిన్న సన్నకారు రైతులకు 90% సబ్సిడీతో, పది ఎకరాలు భూమిక రైతులకు 75% సబ్సిడీతో పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. నెలలోపు రైతులు వాటాలు చెల్లించేలా చూడాలని, మొదటి పర్యవేక్షణ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కలెక్టర్ అనుమతితో దరఖాస్తు చేసుకున్న రైతులకు బిందు సేద్యం పరికరాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

# అవినీతి సిబ్బందిపై చర్యలేవి?

### - ఆ ముగ్గురిని వెనకేసుకొస్తున్న ఉన్నతాధికారి - మామూళ్లు ఇచ్చుకోలేక బాధితుల అవస్థలు

### - అవినీతిమయంగా మారిన జనన మరణాల నమోదు శాఖ




**ధర్మవరం మేజర్ న్యూస్:** జనన మరణ అపార్ సర్టిఫికెట్లు కోసం వెళ్లిన బాధితుల నుంచి భారీ ఎత్తున డబ్బులు డిమాండ్ చేస్తూ పీల్చి పిండి చేస్తున్న ఆ ముగ్గురు అవినీతిపరులపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారి మీనమేశాలు లెక్కించడం పలు అనుమానాలకు దారితీస్తోంది. చేయి తడపందే ఎటువంటి పని చేయలేని పరిస్థితి ధర్మవరం మున్సిపాలిటీలో నిత్యం జరుగుతున్న తంతు. అందులోనూ జనన మరణాల శాఖ నమోదు కేంద్రం మొదటిదిగా చెప్పవచ్చు. ఆ శాఖలో జరుగుతున్న అవినీతిపై పత్రికలలో ప్రముఖంగా వచ్చినా అక్కడ అవినీతి సిబ్బందిపై చర్యలు తీసుకోవడంలో మెతక వైఖరి అవలంబించడం పలు అనుమానాలు దారితీస్తోంది. ఇక్కడ జరుగుతున్న అవినీతిలో ఉన్నతాధికారి ఆశీస్సులు ఉన్నాయన్న విమర్శలు పట్టణ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. దీంతో ముగ్గురు సిబ్బంది మరింత రెచ్చిపోతూ వసూళ్లలో మరింత దూసుకుపోతున్నారని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

**మామూలు ఇచ్చుకోవడానికి డబ్బులు లేక తీవ్ర అవస్థలు.....**

ధర్మవరం పట్టణంలో 70% మంది చేనేత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారు నమ్ముకున్న వృత్తి ద్వారా గిట్టుబాటు కూలి దొరక్క ఇబ్బందులు పడుతున్న తరుణంలో గోటి చుట్టుపై రోకలి లా తయారైంది వారి అవస్థలు. జనన మరణాల నమోదు శాఖకు సర్టిఫికెట్ కోసం వెళితే రోజుల బడి తిప్పుకోవడం చివరికి రూ. 800 నుంచి రూ. 2500 వరకు డబ్బులు డిమాండ్ చేయడం పట్ల సర్టిఫికేట్ కోసం వెళ్ళిన బాధితులు గగ్గోలు పెడుతున్నారు. . అపా ర్ సర్టిఫికెట్లు కోసం ప్రస్తుతం విద్యార్థులు తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు చెప్పనలివి కాదు. వారి ఇబ్బందులు ఆసరాగా చేసుకున్న ఆ శాఖ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ దండుకుంటున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

**ఆ ముగ్గురిని వెనకేసుకొస్తున్న ఉన్నతాధికారి?..**

జనన మరణాల నమోదు శాఖలు పనిచేస్తున్న ముగ్గురు సిబ్బంది చేతివాటం ప్రదర్శించడం మారుతున్నా వారిపై ఉన్నతాధికారి చర్యలు తీసుకోక పోవడంపట్ల పలు విమర్శలకు దారితీస్తోంది. అవినీతిలో కంప్యూటర్ ఆపరేటర్ , అక్కడ ఓటీపీ భాద్యతలు నిర్వహిస్తూ అదనంగా శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో వసూలైన మొత్తంలో ఆ శాఖ ఉన్నతాధికారి కి వాటా వెళ్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ శాఖ ఉద్యోగి ఎన్డీఏ కూటమిలోని ఓ పార్టీ పేరు చెప్పుకొని ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు మున్సిపాలిటీ వర్గాలు పేర్కొంటున్నాయి. వచ్చే ఏడాది పదవీ విరమణ చేసే ఆ ఉన్నతాధికారి మాత్రం ఎవరు ఏమి చేసుకుంటే నాకెంటిలే ఉన్నంతలో కాలం గడుపుకొని వెళ్దాం అన్న రీతిలో వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఈ ఉన్నతాధికారి కూడా కూటమి ప్రభుత్వం లోని ఓ పార్టీకి విధేయుడుగా ఉంటూ మిగిలిన రెండు పార్టీల నాయకులకు సహకరించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించకుండా ఇబ్బందులు పడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీంతో ఆ రాజకీయ నాయకులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధి కారి వ్యవహార శైలి అలాగే కొనసాగితే భవిష్యత్తులో ఆందోళనకు సిద్ధం కావడానికి అధికార పార్టీకి చెందిన రెండు పార్టీలు సమాయత్త మవుతున్నట్లు వాఖ్యలు వినిపిస్తున్నాయి.






## నేడు అనంతకు అహుడ చైర్మన్ టిసి వరుణ్ రాక...

### - భారీ స్వాగత ఏర్పాట్లు చేస్తున్న జనసేన కూటమి నాయకులు

### - నగరమంతా వెలిసిన భారీ ఫ్లెక్సీలు - 300 వాహనాలతో భారీ ర్యాలీ

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు టి సి వరుణ్ అహుడ చైర్మన్ హెూదాలో మొదటిసారి అనంత నగరానికి విచ్చేస్తున్నారు. అనంతపురం జిల్లా సరిహద్దుల్లోని బాటలో సుంకులమ్మ దేవాలయం వద్ద నుండి టీసీ వరుణ్‌కు స్వాగతం పలికేందుకు అనంతపురం జిల్లా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు 300 వాహనాలతో భారీ స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఉదయం 9:30 గంటలకు టీసీ వరుణ్ బాటలో సుంకులమ్మ దేవాలయం వద్దకు చేరుకొని ఉన్నారు. అక్కడినుండి గుత్తి టోల్ గేట్, కల్లూరు, పాము రాయి, సోముల దొడ్డి ఆంజనేయస్వామి సర్కిల్, శ్రీ 7 కన్వెన్షన్ హాల్, గుత్తి రోడ్డు ఐదు లైట్ల సర్కిల్, పాతూరు గాంధీ సర్కిల్, శ్రీ కంఠం, కొత్తూరు జూనియర్ కళాశాల ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా క్లాక్ టవర్ చేరుకుంటారు. అక్కడ భారీ గజమా లతో వరుణ్ కు స్వాగతం పలకను న్నారు. సప్తగిరి సర్కిల్, గవర్నమెంట్ హాస్పిటల్ అంబేద్కర్ ఫ్లైఓవర్ మీదుగా అహుడ చైర్మన్ టీసీ వరుణ్ స్వగృహానికి భారీ ర్యాలీ చేరుకుంటుంది. టీసీ వరుణ్ కు భారీ స్వాగతం పలికేందుకు నగరం నిండా ఫ్లెక్సీలు వెలిశాయి.







## హోంగార్డు కుటుంబానికి రూ. 4,32,000/- ఆర్థిక సాయం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు ఎన్ ఆంజనేయులు ( హెచ్ జి నంబర్ 182) కుటుంబానికి రూ. 4,32,000/- ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ ఛేంబర్లో మృతుడి భార్య జయలక్ష్మికి బుధవారం అందజేశారు. ఈ డబ్బును వృథా చేసుకోకుండా పిల్లల/కుటుంబ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఉమ్మడి జిల్లా హోంగార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా మృతిచెందిన సహచర హోంగార్డు కుటుంబాలకు అందజేయడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, రిజర్వ్ ఇన్స్పెక్టర్ మధు, తదితరులు పాల్గొన్నారు

## యువతకు ఆదర్శం మంత్రి నారా లోకేష్

**- పద్మశాలి సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** టీటీడీ పాలక మండలిలో పద్మశాలి ఆడపడుచుకు అవకాశం కల్పించడంతో పద్మశాలి సంక్షేమ ,అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఉండవల్లిలోని నారా లోకేష్ క్యాంప్ కార్యాలయంలో కలిసి రేషంమాల వేసి,శాలువాతో సన్మానించి భవనారాయణుడు మగ్గం నేసే చిత్రపటాన్ని అందజేశారు. నారా లోకేష్ మాట్లాడుతూ నామినేటెడ్ పదవులను పొందిన ప్రతిఒక్కరు పార్టీ విధానాలను అనుసరిస్తూ, ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. మీకిచ్చిన బాధ్యతలు ప్రభుత్వంకు మంచి పేరు వచ్చేలా మీ పనితీరు ఉండాలని కోరారు. చేనేతలకు తప్పకుండా చేయూతను అందిస్తున్నామన్నారు. మంత్రి సబిత తో చర్చించి ఇంకా మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోతుల లక్ష్మి నరసింహులు నారా లోకేష్ తో మాట్లాడుతూ మాలాంటి ఎందరో యువతకు తమరు ఆదర్శం అని కొనియాడారు. వెనుకబడిన తరగతులకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అవకాశాలు కల్పిస్తున్న తమకు, చంద్రబాబు నాయుడుకు ఎల్లపుడు కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్షేమంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట

**- మైనార్టీ సంక్షేమం కోసం 4376 కోట్లు కేటాయించడం శుభపరిణామం**

**- ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు**

**- టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ మొద్దీన్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం కోసం పెద్దపీట వేసిందని తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీ తొలి బడ్జెట్ సమావేశంలో కూటమి ప్రభుత్వం మైనార్టీల కోసం 4376 కోట్లు నిధులు కేటాయించడంపై ఆంధ్రప్రదేశ్ లోని మైనార్టీలంతా తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటారని గౌస్ మోద్దీన్ తెలిపారు. అనంతపురం నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ ప్రయోజనం పొందే బడ్జెట్ను కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మైనార్టీలకు అన్యాయం చేసిందని, హామీల పేరుతో మోసం చేసిందని గౌస్ మొద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే మైనార్టీల కు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం ముస్లిం మైనార్టీలపై తెలుగుదేశం పార్టీకి ఉన్న ప్రేమను మరోసారి చాటుకుందన్నారు. రాబోయే రోజుల్లో మైనార్టీలకు మరింత న్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఉంటుందని నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ మైనార్టీలకు వెన్నంటే ఉంటారని తెలిపారు.

## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

**- మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా**



పామిడి, మేజర్ న్యూస్ : కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా పేర్కొన్నారు. ముందుగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 10వ వార్డులో బుధవారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏ ఒక్క పార్టీలోనూ లేని విధంగా టీడీపీలో మాత్రమే కార్యకర్తలకు బీమా ఉందన్నారు. టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తల్లో ధీమా నెలకొందన్నారు. సభ్యత్వం వల్ల బీమాతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, మాజీ వార్డు మెండర్ హమాలీ గోపాల్ నాయకులు మహమ్మద్రఫీ, సుంకప్ప, పాల్గొన్నారు.

# తలుపుల ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వసతులు కల్పించండి

**- కు.ని. ఆపరేషన్లు ఆస్పత్రిలోనే చేయాలి**

తలుపుల, మేజర్ న్యూస్: గత ప్రభుత్వ హయాంలో అన్ని హంగులతో కూడిన ఆసుపత్రి నూతన భవనాలు నిర్మించారు. అయితే మండల ప్రజలకు 24 గంటలు ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చేయాలని మండల వాసులు కోరుతున్నారు. ఆస్పత్రికి పూర్తిస్థాయి లో సిబ్బంది నియమించి ప్రజలకు ఎల్లవేళలా మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులు స్థానికంగా ఉండి వైద్య సేవలు అందిస్తున్నారు. 29 లక్షలతో పవర్ గ్రీడింగ్ వారు తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కార్పొరేట్ దీటుగా పరికరాలు ప్రభుత్వ ఆసుపత్రి కీ అందించారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తూ ఉండేవారు. అయితే మండల కేంద్రంలో కుటుంబ నియంత్రణ లేకపోవడం ప్రజలు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. మండల పరిధిలో దాదాపు 17 పంచాయతీలు ఉండగా 130 పైగా గ్రామాలు ఉన్నాయి. గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా తలుపుల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించు కొని తిరిగి వెళుతూ ఉంటారు.




సిబ్బంది ప్రభుత్వ వైద్యులు మాత్రం అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారు.కానీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు లేకపోవడం ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ విషయాన్ని వైద్యులు ఆఫ్తాఫ్ దృష్టికి తీసుకెళ్లగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## రైతుల కోసం ఎందాకైనా...



**- సాగు తాగునీరు లేకుంటే జీవనాధారం కష్టం...**

**- జోలి పట్టైనా హెచ్ ఎల్ సి కాల్వ మరమ్మతులు చేసి తీరుతాం..**

**- నార్పల మండలం తుంపెర హెచ్ఎల్సిడీప్ కట్ ను పరిశీలించిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి**

**అనంతపురం మేజర్ న్యూస్ :** రైతుల కోసం ఎందాకైనా వెళ్లేందుకు తాను వెనకాడనని జెసి ప్రభాకర్ రెడ్డి పునరుద్ఘాటించారు. నార్పల మండలం తుంపెర గ్రామం వద్ద హెచ్ ఎల్ సి కాలువ డీప్ కట్ ను బుధవారం ఆయన పరిశీలించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ యువతకు వ్యవసాయమే ప్రధాన ఆధారంగా మారుతుందన్నారు. తాగు తాగునీరు లేకుంటే జీవనాధారం కష్టమవుతుందని నీటి వనరులను బాగు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కెనాల్ గేట్ల విషయంలో ఆయన తనదైన శైలిలో స్పందించారు. పుత్తూరు నుండి తుంపెర గ్రామం వరకు ప్రతి రైతు వద్దకు తాను వెళ్తానని.. పంజాబ్ రాష్ట్రంలో రైతులు కాలువ మరువతులు ఎలా చేపడుతారో రైతులకు ఈ సందర్భంగా వివరించారు. అవసరమైతే జోలిపట్టైనా హెచ్ఎల్సీ కాలువను మరవతులు చేసి, చివరి ఆయకట్టు వరకు హెచ్.ఎల్.సి నీరును తీసుకెళ్తామని జెసిపిఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి రైతు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని.. రైతాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రైతులు కూడా నీటి వనరుల సంరక్షణలో భాగస్వాములు కావాలని జెసి ప్రభాకర్ రెడ్డి కోరారు.



## రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా యం.ఆదినారాయణ



శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం శింగనమల మండల కేంద్రానికి చెందిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన యం.ఆదినారాయణను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వలు జారీ చేయడం జరిగింది. శింగనమల నియోజకవర్గంలో టిడిపి అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేయడం జరిగింది. గతంలో యం. ఆదినారాయణ తెలుగు యువత జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2024 ఎన్నికల ముందు అనంతపురం ఇంటిగ్రేడ్ శిక్షకుడిగా పనిచేయడం జరిగింది. తనను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఐటీ శాఖ మంత్రి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ,అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి,ఆలం నరసయ్య నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి దండు శ్రీనివాసులుకు తనకు డైరెక్టర్ పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలని ఆదినారాయణ తెలియజేశారు.

## జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య చెన్నారెడ్డికి బెస్ట్ టీచర్ అవార్డు..

**శుభాకాంక్షలు తెలిపిన హెచ్ఓడిలు ఆచార్యులు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి చెన్నారెడ్డికి బెస్ట్ టీచర్ అవార్డు వచ్చిన విషయం విధితమే. బుధవారం మెకానికల్ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ కళ్యాణి రాధా, డాక్టర్ ఓం ప్రకాష్, కంప్యూటర్ సైన్స్ విభాగం వైస్ ప్రిన్సిపల్ ఆచార్య వసుంధర, ఆచార్య సి శోభ బిందు, ఆచార్య కే మాధవి, ఆచార్య డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ కె ఎస్ భారతి, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ సోమి చెన్నారెడ్డి లు ప్రిన్సిపల్ ఆచార్య చెన్నారెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు.

# నేను బీసీ బిడ్డనే, బీసీలందరూ నా వారే : ఎంపీ

**-ఉప్పర కులస్థులకు పోజిషన్, బౌండరి ధృవ పత్రం అందించిన ఎంపి బికే**
**-సగర, ఉప్పర కులస్తులకు బౌండరీ పొజిషన్ పత్రం అందజేత**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ లందరూ నా కులస్తులేని నేను కూడా ఒక బీసీ బిడ్డని అని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని అక్కమ్మకొండ వద్ద ఉప్పర సగర కులస్థులు నిర్మిస్తున్న కళ్యాణ మండప స్థలాన్ని పరిశీలించారు. ఎంపి బికే పార్థసారథి ఈ సందర్భంగ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి హజరై, అనంతరం ఉప్పర సగర కులస్థుల కళ్యాణ మండప స్థలాన్ని పరిశీలించి, బిసి కులస్థులేకాదు, రాష్ట్రంలోని ప్రజలందలు, అన్ని కులస్థులు నా వారే అని, ఉప్పర కులస్థులు నిర్మిస్థున్న కళ్యాణ మండపంకు తన వంతు సహయంగ 80 లంక్షలు నిధులు విడుదల చేయిస్తున్నానని, ఇంక అవసరమైతే మరికొన్ని నిధులు విడుదల చేయిస్తానని, అన్నారు ఎంపి బికే. ఉప్పర కులస్థులు కళ్యాణ మండపం నిర్మించడం శుభ పరిణామమని, మా నాయకుడు ఎపి సియం చంద్రబాబు ఎపిని అభివృద్ధి బాటలో నిలుపుతున్నాడని,అన్నారు. 2014లో తేదేపా గెలిచాక పెనుకొండకు గొల్లపల్లి రిజర్వాయర్, కియ కార్ల పరిశ్రమ తీసుకురావడంలో చంద్రబాబు ఎంతో కష్టపడ్డారని, 2019 లో వైసిపి అధికారంలోకి రాగానే పలు పరిశ్రమలు ఎపిని వదిల వెళ్ళిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఊప్పర సగర కులస్థులు నిర్మిస్థున్న కళ్యాణ మండపంకు సంబందించిన పోజిషన్ ధృవ పత్రం, బౌండరీ ధృవ పత్రం ను సోమందేపల్లి మండల ఉప్పర సగర సంఘం అద్యక్షూలు రాంచంద్ర, టిడిపి రాష్ట్ర ఉప్పర సగర సాధికారిక మెంబరు బోర్ వేల్ గోపాల్, మాజి ఎంపిటిసీ బాబయ్య మరియూ ఉప్పర కులస్థులకు అందించారు. త్వరలో ఈ కళ్యాణ మండపంకు భూమి పూజ చేస్తామన్నారు.

# అత్యంత విలువైనది పిల్లల ముఖంలో చిరునవ్వు...

**చిన్నారులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు...**
**ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రపంచంలో అత్యంత విలువైనది పిల్లల ముఖంలో చిరునవ్వు అని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. నేడు బాలల దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోని ప్రతి పిల్లలకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. మనసులో ఎటువంటి కల్మషం లేకుండా ఆనందంగా గడిపే క్షణాలే బాల్యము, బాల్యం మనందరికీ దేవుడు ఇచ్చిన వరం ,పిల్లలు దేవుడు మనకు ఇచ్చిన వరాల మూటలు అందుకే ఆనందంగా గడిపే బాల్యాన్ని అందంగా గడిచేలా చూసే బాధ్యత మనందరిదీ అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ తెలిపారు.

## అభివృద్ధిని చేతల్లో చూపిస్తా

**- అయ్యప్ప సన్నిధిలో ఎంపీ బీకే పార్థ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని సోమందేపల్లిలో హిందూపురం రోడ్డూ నుండి అక్కమ్మ కొండ పై వరకు రోడ్డు నిర్మాణం చేయిస్తా, రోడ్డుకు 10లక్షలు, ఉప్పర సగర కళ్యాణ మండపానికి 80 లక్షలు, నక్కలగుట్టలోని మసీదు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎంపీ బికే పార్థసారథి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట ఖచ్చితంగ నిలబెట్టుకుంటా అన్నారు. బోయ, బలిజ, వడ్డెర్లు, ముస్లీం మైనారిటీలు ఇలా ప్రతి కులస్థులకు న్యాయం చేస్తా అని తెలిపారు. త్వరలో ఉప్పర సగర కళ్యాణ మండపంకు భూమి పూజ చేస్తా తెలియజేశారు. అక్కమ్మ కొండ మీద నూతన అయ్యప్పస్వామి దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి మార్గం చూపుతామని ప్రతి ఒక్క కులస్తులు ఒకరికొకరు గౌరవించు కుంటూ బీసీ వర్గాలందరూ ఐక్యమతో మిగిలిన కులస్తులను కూడా కలుపుకొని ముందు కు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలలు ధరించిన శ్రీనివాసులు, అజంతా తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన వృద్ధుడు

**- విశ్వదీప సేవా సంఘం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శాంతి నగరకు చెందిన మచ్చా వెంకటేశ్వర్లు (74) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు విశ్వదీప సేవా సంఘమునకు సమాచారం అందించగా, వారు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రదానమును స్వీకరించారు. జిల్లా అంతత్వ నివారణ సంస్థ, హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ శ్రీకాంత్ ద్వారా నేత్రాలను స్వీకరించడం జరిగిందని వారు తెలిపారు. నేత్రదానానికి సహకరించిన దాత యొక్క కుమారులు రాంబాబు, తేజ మూర్తి, కూతురు సువర్ణ, అల్లుడు విజయ సారధి కు విశ్వ దీప సేవా సంఘం వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి, వెంకటేష్, రఘు, మాధవ, అక్కులప్ప తదితర సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు భోజన పంపిణీ అదృష్టంగా భావిస్తాను

**- లాయర్ గుంటప్ప**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలకు తన వంతుగా భోజన పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తానని లాయర్ గుంటప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గత కొన్ని సంవత్సరాలుగా కళాశాల చైర్మన్ బండి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నడుస్తోంది. ఇందులో భాగంగానే లాయర్ గుంటప్ప తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విరాళంగా నగదును ఇచ్చి, భోజన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్టణంలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప తెలిపారు. 430 మంది బాలికలకు స్వయంగా లాయర్ గుంటప్ప చైర్మన్ వేణుగోపాల్ స్వయంగా వడ్డించారు. అనంతరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ లాయర్ గుంటప్పకు, కళాశాల చైర్మన్ బండి వేణుగోపాలకు, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గురుకుల పాఠశాల భవన నిర్మాణం చేపట్టండి

**-రాష్ట్రబీసీ,సంక్షేమశాఖ మంత్రి సవితకు వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ లేఖ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలో మహాత్మాజ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల భవన సముదాయ నిర్మాణానికి సంబంధించిన పనులు చేపట్టాలని రాష్ట్ర బీసీసంక్షేమశాఖ మంత్రిసవితకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్యాదవ్ లేఖ రాశారు. ధర్మవరం నియోజకవర్గంలో అత్యధికక వెనుకబడిన తరగతుల విద్యార్థులు నీవసిస్తున్నారని వీరు గురుకుల పాఠశాలలో విద్యాభ్యసించాలంటే దూర ప్రాంతాలకువెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జీఓనెం బర్ 12 ద్వారా ధర్మవరానికి మంజూరైన మహాత్మాజ్యోతిభా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల వచ్చే విద్యాసంవత్సరం నుండి ప్రారంబించడానికి అనుగుణం గా భవన నిర్మాణాన్ని ఏర్పాటుచేసేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని మం త్రి కోరారు. పాఠశాల నిర్మాణం కోసం గతంలో కేటాయించిన రూ.36 కోట్ల నిదులకు అదనంగా తాజా అంచనాలకు అనుగుణంగా నిదులుకేటాయించి వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉజ్వలభవిష్యత్తు అందించాలన్న కూటమి ప్రభుత్వ ఆకాంక్షను నెరవేర్చాలని మంత్రిసత్యకుమార్ లేఖలో కోరారు.

## రెవిన్యూ సహాయకుడి మృతికి సంతాపం

**-కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన టిడిపి నాయకులు..**



**రామగిరి మేజర్ న్యూస్ :** గ్రామ రెవెన్యూ సహాయకుడు ఎటి పెద్దన్న అనారోగ్య కారణంతో మృతి చెందాడు. రామగిరి తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ సహాయకుడిగా ఎన్నో సంవత్సరాల నుంచి సేవలు అందించాడు. ఈ విషయం తెలుసుకున్న రామగిరి మండల టిడిపి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి టిడిపి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు, వై సురేష్, క్రాంతి, గంగిరెడ్డి, గుంతపల్లి సురేష్, డీలర్ నర్సయ్య తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విద్యార్థుల అల్పాహారంకోసం విరాళం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని బీఎస్ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు అల్పాహారానికి దాతలు రూ.10,500 విరాళాన్నిఆ పాపఠశాల హెచ్ఎం ఉమాపతికి అందజేశారు. పాఠశాలలో ప్రత్యేక శిక్షణ తరగతులలో భాగంగా విద్యార్థులకు సాయంత్రం సమయాల్లో అల్పాహారాన్ని అం దించేందుకు దాతలు బాబావలి, హరీశ్, ఉట్టిశివప్రసాద్, చౌడయ్య, హేమారాజ్, వెంకటనారాయణ, శివ విరాళాన్ని అంందజేశారు.

## పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం వైస్ ఎంపీపీ హరిత ఆధ్వర్యంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో రామకుమార్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపీడీవో కోర్సు డైరెక్టుగా మరియు శిక్షకులుగా వ్యవహరించారు. మండల విస్తరణ అధికారి గోవిందప్ప, పంచాయతీ కార్యదర్శులు ముత్యాల నాయుడు, రాజశేఖర్, శిక్షకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని గ్రామసభలు నిర్వహించి అన్ని అనుబంధ శాఖల అధికారులు పాల్గొని ప్రజలందరి భాగస్వామ్యంతో జిపిడిపి తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మండల అధికారులు, వెలుగు వివో ఏ లు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

### - టిడిపి మహిళా నాయకురాలు పర్వీన్‌బాను



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ముస్లిం మైనార్టీల తరపున టీడీపీ మైనార్టీ మహిళ నాయకురాలు పర్వీన్ భాను కృతజ్ఞతలు తెలియ జేశారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం లో ముస్లిం ల కుటుంబాలకు న్యాయం చేస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో కర్నూలు జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచారం, హత్య చేశారని ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు పరిహారం అందించారని, అలాగే చిత్తూరు జిల్లా పుంగనూరులో మిస్బా కుటుంబానికి 10 లక్షలు, అనంతపురం జిల్లాలో చెందిన అబ్దుల్లా భార్యకు ఆర్థిక సాయం, బీరాలలో అమీన్ ఆరిఫ్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం , ఇమామ్లు మౌజన్లు, పాస్టర్లకు ప్రోత్సాహకాలు , చంద్రన్న విద్యా పథకం లో మదరసాలకు 550 మంది వాలంటీర్లు తిరిగి నియమించడం , 250 మంది ఉర్దూ టీచర్లు నియమిస్తున్నందుకు ముస్లిం సోదరులు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ముస్లిం సమాజానికి వారు అభివృద్ధికి ఎదురు చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని హిందూపురం శాఖా గ్రంథాలయం లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి శ్రీధర్ బుధవారం ఓ ప్రకటనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా ఈ నెల 14వ తేదీ న బాలల దినోత్సవం, 15 వ తేదీ పుస్తక ప్రదర్శన ,16 వ తేదీ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుట, 17 వతేదీ కవి సమ్మేళనం ,18వ తేదీ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు, 19వ తేదీ మహిళా దినోత్సవం ,20వ తేదీ డిజిటల్ గ్రంథాలపై అవగాహన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఉంటుందని ఇందులో విద్యార్థులు, పుర ప్రజలు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ప్రధాన రహదారి పరిశుభ్రం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కదిరి- హిందూపురం ప్రధాన రహదారి ఎస్ఐ మల్లికా ర్జున రెడ్డి దగ్గరుండి రోడ్డుపై పేరుకు పోయిన మట్టిని తొలగింపజే స్తూ రోడ్డు ను శుభ్ర పరచడం జరిగింది. అంతేకా కుండా ప్రధాని రహదారిపై మురుగు నీరు పారుతుండడం, మరోవైపు మట్టి తిప్పలు పేరుకుపోవడంతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమే ఎస్సై స్పందిస్తూ బుధవారం సాయంత్రం జెసిబి ద్వారా రోడ్డుపై పేరుకుపోయిన మట్టి దిబ్బలను తొలగింప చేయించారు. దీంతో ఎస్ఐ తర్వాత తీసుకొని రోడ్డును శు భ్రపరచడం పట్ల మండల ప్రజలతో పాటు రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్సై పట్ల ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ కిషోర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాంప్రసాద్ నాయక్‌కు నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలి

నల్లమాడ, మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిందని, ముఖ్యంగా టిడిపి పార్టీ గెలుపు కోసం జి వి పిహెచ్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాంప్రసాద్ నాయక్ కృషి చేశారని, ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నారని, రాంప్రసాద్ నాయక్ కు నామినేటెడ్ పోస్ట్ ఇవ్వా లని ఎదిగిన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కదిరి పుట్టపర్తి నియోజకవర్గం లో రాంప్రసాద్ నాయక్ టీడీపీకి మద్దతుగా ప్రచారం చేశారని, గిరిజనులకు మద్దతుగా నిలిచి వారి అభివృద్ధికి పాటు పడ్డారని, అలాంటి వ్యక్తికి నామినేటెడ్ పోస్ట్ ఇవ్వడం వల్ల గిరిజనుల సంక్షేమం అభివృద్ధికి విచ్చేస్తారని గిరిజన సంఘం నాయకులు తెలిపారు. చంద్రబాబు నాయుడు రాంప్రసాద్ నాయక్ వంటి వారికి నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు బుధ వారం గ్రామ పంచాయతీల వార్షిక అభివృద్ధి ప్రణాళిక పై మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్య దర్శులు డిజిటల్ సహాయకు లకు ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, తాసిల్దార్ అనంత చారి లు శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీ ల అభివృద్ధి లో అన్ని శాఖల ద్వారా వనరుల సమీకరణ చేసి ఆయా శాఖలకు సంబంధించి ఏ రకమైన పనులు చేపట్టినట్ల యితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయో ఆ విధంగా ప్రణాళికలు రూపొందించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ట్రైనర్ ఆఫ్ ట్రైనిస్, ఎంపీడీవో, విస్తరణ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ ఉంటారన్నారు. గురువారం ఎంపీటీసీలు జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచుల కి శిక్షణ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.

# వర్షానికి వరి రైతులు విలవిల

### - వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి ఆదుకోవాలి



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలం లో ఎర్రగుండ్లవారిపల్లి, జవకల, గువ్వలపల్లి, పూల కుంట్లపల్లి, మలక వారి పల్లి తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలు మంగళవారం కురిసిన వర్షానికి పూర్తిగా నేలమట్టం అవడంతో రైతులు విల విల లాడుతున్నారు. రైతులు ఎంతో ఆశతో బోరు బావులు కింద పంటల సాగు కోసం అప్పులు చేసి మరి పంటల ను సాగు చేశారు. సాగుచేసిన అప్పటి నుంచి రైతులు పంటలను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో వర్షానికి మండలంలో వరి పంట మొత్తం నేల పాలు కావడంతో వరి రైతులు చేతికొచ్చిన పంట కళ్ళు ఎదుటే పంట మొత్తం తీవ్రంగా నష్టపోవడంతో వరి రైతులు, మొక్కజొన్న, వేరుశనగ, కూరగాయల పంటల రైతులు విల విల లాడుతున్నారు. ఎంతో ఆశతో పంటల సాగు చేస్తే ఇలా వర్షానికి పూర్తిగా పంటలు నాశనమయ్యాయి. రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగు కోసం ప్రైవేట్, వడ్డీ వ్యాపారుల నుండి తెచ్చిన అప్పులు, ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని రైతులు తమ బాధను వ్యక్తం చేశారు. వరి పంట సాగు కోసం ఎకరాకు వరి నారు కోసం, దుక్కి దున్నడానికి, కలుపు తీయడానికి, క్రిమిసంహారక మందులకు, కోతకోయడానికి మొత్తం ఎకర వరి పంట సాగుకు దాదాపు 30 వేల రూపాయలు ఖర్చు అయినట్లు రైతులు కొండారెడ్డి, ప్రభాకర, రమణ, ప్రతాప్ రెడ్డి, జయప్ప, సురేష్ రైతులు తమ బాధను అర్థం చేశారు. వర్షానికి వరి పంట మొత్తం నేలపాలైన మండల వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు , రెవెన్యూ అధికారులు వర్షానికి నష్టపోయిన పంటలను చూడ డానికి ఎవరు కూడా కన్నెత్తి చూడడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించి , పంట నష్టాన్ని అంచనా వేసి, పంట నష్ట పరిహారం, పంటల భీమా అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ సీఈఓ

**శింగనమల,మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు సమగ్రమైన ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీల సర్పంచులకు, ఎంపీటీసీలకు, పంచాయతీ కార్యదర్శుల కు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు 2025-2026 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంనకు జిల్లా పరిషత్ సీఈఓ వెంకటసుబ్బయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు ప్రణాళికలు తయారు చేసేటప్పుడు పంచాయతీ పరిధిలోని మహిళలు, విద్య,వైద్యం, యువత,విద్యార్థులు,రైతులు,కూలీలను అందరినీ దృష్టిలో ఉంచుకొని తయారు చేయాలని తెలిపారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వంలు అందిస్తున్న నిధులను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో, విడుదలైన నిధులను అభివృద్ధికి వాడుకోకపోతే భవిష్యత్తులో ఆయా గ్రామ పంచాయతీలు అభివృద్ధికి ఆస్కారం ఉండదన్నారు. గ్రామ పంచాయతీలకు ముఖ్యమైన పనులను గుర్తించాలని అన్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం సమగ్రమైన ప్రణాళికలు తయారు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ నిర్మలా కుమారి, సర్పంచులు గుజ్జల వెంకట్రాముడు,నాగ మునెమ్మ,వైస్ ఎంపీపీ విజయా, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, మండల పరిధిలోని వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**కదిరి, మేజర్ న్యూస్:** ఈనెల 12వ తేదీన హిందూపురంలో ముదిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కరాటే పోటీలు అండర్ 14, 17 బాల, బాలికల బరువు ఆధారంగా పోటీలు జరిగాయి. ఈ పోటీలలో కదిరి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఇందులో శ్రీ శాంతినికేతన్ పాఠశాలలో చదువుతున్న మహ్మద్ కైఫ్ బంగారు పతకాన్ని, చైతన్య పాఠశాలలో చదువుతున్న మహ్మద్ కైఫ్ బంగారు పతకాన్ని, సెయింట్ థామస్ పాఠశాలలో చదువుతున్న పవన్ కుమార్ బంగారు పతకాన్ని, నారాయణ పాఠశాలలో చదువుతున్న జస్విత కాంస్య పతకాన్ని, నల్లచెరువు మోడల్ స్కూల్ లో చదువుతున్న సుస్మిత కాంస్య పతకాన్ని సాధించారు. ఈ పోటీల్లో బంగారు పతకం సాధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు కరాటే మాస్టర్ షాకీర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థులకు వారి పాఠశాల ప్రధానోపాధ్యా యులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## కర్ణాటక అక్రమ మద్యం పట్టివేత



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గలహిందూపురం, లేపాక్షి మండలాల్లో కర్ణాటక అక్రమ మద్యం అమ్ముతున్న వారిపై దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్, నాగ మద్దయ్య ఆదేశాల మేరకు హిందూపురం, లేపాక్షి మండలాల నందు గల కర్ణాటక అక్రమ మద్యం మీద దాడులు జరుపగా, లేపాక్షి మండలం హంద్రీనీవా కాల్వ దగ్గర గొంగిటపల్లి గ్రామంలో భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి నుండి 48 హయవార్డ్స్ విస్కీ ని, ఒక ద్విచక్ర వాహనం ను, అదేవిధంగా హిందూపురం మండలం కోటిపి గ్రామం లో రామకృష్ణప్ప అనే వ్యక్తి నుండి 123 హయవార్డ్స్ మద్యం ప్యాకెట్స్ ను మొత్తం 171 మద్యం ప్యాకెట్స్ (లీటర్లు 17.89)ను స్వాధీన పరుచుకొని, రిమాండ్కి పంపించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు పృథ్విరాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ, రమణ, సతీష్ మరియు వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ ఆంజనేయులు, సురేష్,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగదామా, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంటల బీమా నమోదు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలి

**- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క రైతు పంటల బీమా నమోదు చేసుకోవాలని, ఇందుకోసం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించి ప్రైమరీ సెక్టార్ పై జాయింట్ కలెక్టర్ నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పంటల బీమా కు సంబంధించి రైతు వాటా రైతు వెంటనే చెల్లించి నమోదు చేసుకోవాలని, నవంబర్ 15వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు నెల రోజులపాటు పంటల బీమా నమోదుకు సమయం ఉందని, నెలరోజుల సమయంలో రైతులంతా పంటల బీమా నమోదు పూర్తయ్యేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పత్తి కొనుగోలుకు



సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని మార్కెటింగ్ శాఖ ఏడిని ఆదేశించారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులకు సంబంధించి రైతు వాటాని ఏపీ మార్క్ఫెడ్ కు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు చెల్లించేలా చూడాలన్నారు. వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు అమ్మకుండా ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పి ధరలకు అమ్మాలని, ఈ విషయమై ఎరువుల డీలర్స్ షాపులను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు వారి శాఖ పరిధిలో వందరోజుల ప్రణాళికను కేటాయించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో సిరికల్చర్ కింద పంటల సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల కింద పూర్తిస్థాయిలో లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఫిషరీస్ డిడి శ్రీనివాస్ నాయక్, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, డిసిఓ అరుణ కుమారి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, ఏపీ మార్క్ఫెడ్ ఏడి పెన్నేశ్వరి, సిరికల్చర్ డిఎస్ఓ ఆంజనేయులు, ఆత్మ పీడీ మద్దిలేటి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# కనకదాస రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి**

**అనంతపురం మేజర్ న్యూస్:** సెయింట్ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి ఆదేశించారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్లో ఉన్న మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 18 జరిగే సెయింట్ కనకదాస జయంతి సందర్భంగా సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సెయింట్ కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా ఈనెల 18న జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్. సవిత పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయి వేడుకలు



నవంబర్ 18వ తేదీ అనంతపురంలోని గుత్తి రోడ్డు కె.టి.ఆర్. కన్వెన్షన్ హాల్ నందు జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే అనంతపురంలోని గుత్తి రోడ్ సర్కిల్లో ఉన్న కనకదాస విగ్రహం ప్రాంగణంలో శానిటైజేషన్ ఏర్పాట్లు చేయవలసిందిగా మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. నవంబర్ 18 జరిగే ఈ కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా పోలీసు అధికారులకు, విద్యుత్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, అనంతపురం అర్బన్ తహసీల్దార్ హరికుమార్, జిల్లా పరిషత్ సీఈవో వెంకట సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, డిఐపిఆర్ఓ గురు స్వామి శెట్టి, డిసిఓ అరుణకుమారి, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# వైభవంగా ముగిసిన శ్రీ వరసిద్ధి వినాయక ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం..

## నాల్గవ రోజు గణపతి హెూమం, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శ్రీ వరసిద్ధి వినాయక ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా నాలుగవ రోజు బుధవారం వేద పండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలన్నీ మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన్ తంత్రి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. మంగళవారం సాయంత్రం గణపతి దేవాలయ ఆవరణము నందు శత్రుదోష నివారణ పూజ (కాళీ పూజ) మరియు దీపారాధన అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుండి స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి ప్రత్యేక పూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగం కల్పించారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం గణపతి హెూమం, 9:00 నుంచి 10:45 నిమిషాల వరకు ధ్వజ స్తంభానికి విశేష పూజలు (పున: ప్రతిష్ట) నిర్వహించి, అనంతరం "ధ్వజస్తంభ ప్రతిష్ట" భక్తులు, ప్రజల నడుమ వేద పండితులు పురోహితుల ఆధ్వర్యంలో వైభవంగా ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి మండల చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు భక్తులు తరలిరావడంతో దేవాలయం ప్రణాంగం కిటికీలాడింది. ఈ కార్యక్రమం అనంతరం భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. మధ్యాహ్నం 12గంటలకు మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు.

# తెప్పతిరుణాల మహెూత్సవం

**- పాల్గొన్న బండారు రవికుమార్, లీలావతి**



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీరంగరాయల చెరువు యందు కార్తీక మాసం సందర్భంగా తెప్పతిరుణాల మహెూత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తల్లి,దండ్రులు, టీడీపీ సీనియర్ నాయకులు బండారు లీలావతి, బండారు రవి కుమార్ లు పాల్గొన్నారు.శ్రీ సీతారామ లక్ష్మణ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,శ్రీ భవానిశంకరులు, శ్రీగోల్కొండ వెంకటరమణ స్వాములను రంగ రాయల చెరువులో తెప్ప యందు ఉంచి, తెప్పోత్సవ సంబరాలలో భాగంగా తెప్పపై ఫుంచీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్వాములవారి భక్తాదులు, నియోజకవర్గ టీడీపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు.



# పంటలకు సోకే తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రైతులు సాగుచేసిన పంటలకు సోకే తెగుళ్ళపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని జే శశికళ సూచిం చారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి, గొల్లపల్లి గ్రామాల లోని రైతు సేవ కేంద్రాల పరిధిలో కంది, జొన్న పంటలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని శశికళ కంది , జొన్న పంటలకు ఆశించిన పురుగులు , తెగుళ్ల గుర్తించి వాటికి నివారణకు ఏ ఏ మందులు వాడాలి.... ఇలాంటి జాగ్రత్తలు తీసుకో వాలి... అనే అంశాలపై నిశితంగా సూచనలు సలహాలు ఇచ్చారు .ఉద్యాన శాఖ విస్తరణాధికారి రామాంజనేయులు, మైక్రో ఇరిగేషన్ అధికారి హరిత మాట్లాడుతూ తమ శాఖల ద్వారా అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు బి. మురళీకృష్ణ, రైతు సేవా కేంద్రం సహాయకులు అనుపమ, రైతులు పాల్గొన్నారు.

# 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**-మండల విద్యాశాఖ అధికారులచే గోడ పత్రికల ఆవిష్కరణ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నేటి నుంచి నవంబర్ 20వ తేదీ వరకు ఉరవకొండ శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పండుగ వాతావరణం లో నిర్వహించనున్నట్లు ఉరవకొండ గ్రంథాలయ అధికారి వై ప్రతాప్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ హెచ్. ఈశ్వరప్ప, రమాదేవి చేత బుధవారం గ్రంథాలయ అధికారి సంబంధిత గోడ పత్రికలను విడుదల చేయించారు. ఈ సందర్భంగా వై ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి రమ ఆదేశాల మేరకు నేడు (గురువారం) జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులు, పాఠకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 15వ తేదీ పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుట, 17న గ్రంథాలయ సెమినార్, 18వ తేదీ పలు అంశాలలో వ్యాసరచన పోటీలు, 19వ తేదీ మహిళా కార్యక్రమం నవంబర్ 20వ తేదీ ఆఖరి రోజు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయనున్నట్లు గుర్తు చేశారు. వారోత్సవాల్లో ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని గ్రంథాలయ అధికారి వై. ప్రతాప్ రెడ్డి కోరారు.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లు విడుదల



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నటువంటి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం గ్రంథాలయ వారోత్సవాలు పోస్టర్ ను స్థానిక రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, స్థానిక మండల విద్యాధికారితో విడుదల చేయడం జరిగింది. వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నవంబర్ 14వ తేది చాచా నెహ్రూ జన్మదిన ము సందర్భంగా బాలల దినోత్సవము, 15వ తేది పుస్తక ప్రదర్శన, 16వ తేది గ్రంథాలయం ఉద్యమకారుల సంస్మరణ, 17వ తేది కవి సమ్మేళనము సెమినార్ లు, 18 వ తేది పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, 19వ తేది మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జన్మదినం మహిళా దినోత్సవము, 20వ తేది ముగింపు కార్యక్రమం వివిధ పోటీలలో పాల్గొన్న బాల బాలికల కు బహుమతి ప్రధానం చేయబడును. ఈ కార్యక్రమం నందు ప్రథమ శ్రేణి గ్రంథాలయాధికారి పి కమ్మన్న, సహా గ్రంథాలయాధికారిణి ఎమ్ హేమలత, రికార్డు అసిస్టెంట్ సి రాము, ప్రభాకర్ పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్కార మహాసభను విజయవంతం చేయండి - ఎమ్మార్పీఎస్ పిలుపు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు కుందుర్పి లక్ష్మణమూర్తి మాదిగ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ హాజరై కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ నెల 15 11 2024వ తేదీన 3 గంటలకు అనంతపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ అంశం భారతదేశంలో చారిత్రాత్మకమైనది, ఈ తీర్పు సాధించడానికి న్యాయపోరాటం చేసిన వ్యక్తుల్లో కీలకమైన వ్యక్తులు కేసు బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ మాదిగ, కృపాకర్ మాదిగ, సుప్రీంకోర్టు అడ్వకేట్ గుడిమల్లం గిరిధర్ మాదిగ 5మంది న్యాయదీసుల ధర్మాసనంలో తీర్పుకు వ్యతిరేకంగా 2010వ సంవత్సరంలో రివ్యూ పిటిషన్ (55 86 /2010 ) ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ మాదిగ కేసు వేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ అంశంపై కేసు వేసి, సాధనకు సంబంధించిన పూర్తి ఆధారాలతో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ మాదిగ మొట్ట మొదటిసారిగా మన అనంతపురం జిల్లాకు విచ్చేయుచున్న శుభ సందర్భంగా అంతపురం ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మాదిగ పెద్దలు, ప్రజలు మహిళలు, మేధావులు, విద్యార్థినీ, విద్యార్థులు అన్ని ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అనంతపురం ఉమ్మడి జిల్లాల ప్రచార కార్యదర్శి నాగరాజు మాదిగ, కళ్యాణదుర్గం డివిజనల్ అధ్యక్షులు చింతలపల్లి గౌరయ్య మాదిగ, మాజీ సర్పంచ్ బాబురావు మాదిగ, కంబదూరు మండల అధ్యక్షులు మారెన్నమాదిగ, ఉపాధ్యక్షులు ఒంటిమిది నాగరాజు మాదిగ, కుందుర్పి మండల ఉపాధ్యక్షులు కరిగానిపల్లి వెంకటేష్ మాదిగ, కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు జెన్నే సురేష్ బాబు మాదిగ, సెట్టూరు మండల అధ్యక్షులు మల్లెల నారాయణ మాదిగ, బెరీల చిన్న మాదిగ, రవి మాదిగ, బెలుగుప్ప మండల అధ్యక్షులు సీర్పీ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల వాల్‌పోస్టర్లు విడుదల

**- గ్రంథాలయ అధికారి అంజలి సౌభాగ్యవతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వాల్‌పోస్టర్లను గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి, పాఠకులు, సిబ్బంది ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ ఈ గ్రంథాలయ వారోత్సవాలు 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు నిర్వహించబడునని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తామని, ఇందులో భాగంగా జూనియర్ విభాగంలో ఆరవ, ఏడవ, తరగతి లకు, అదేవిధంగా సీనియర్ విభాగములో ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ తరగతి లకు పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలలో మంచి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీన బహుమతులను అందజేస్తామని తెలిపారు. తదుపరి 14వ తేదీన బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రముఖులు, 17న కవి సమ్మేళనం, 18న చిత్రలేఖనం, 19న ఉమెన్స్ డే ,20న గ్రంథాలయ డే ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున విద్యార్థులు పాఠకులు పాఠశాల ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమణ నాయక్ ,సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్ లతోపాటు పాఠకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు పూర్తిచేయాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులను వెంటనేపూర్తీ చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్రారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. వివిధ కారణాల వల్ల ఇప్పటికే ప్రకటించిన మ న్సిపాలిటీ ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను వెంటనే పూర్తి చేసి మున్సిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని, ఉపాధ్యాయులకు చెల్లిం చాల్సినడీ.ఏ. సంపాదిత సెలవులు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని, 30శాతం ఐఆర్ ప్రకటించాలని, ఉపాధ్యాయులపై బోధనేతర భారం తగ్గించాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించానలి. కోరారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ పట్టణ గౌరవాధ్యక్షులు జిన్నెనాగప్ప, ఉపాధ్యాయులు బషీర్, అహమ్మద్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశానికి తరలిరండి



**ధర్మవరం.మేజర్ న్యూస్:** అనంతపురంలో లలిత కళాప రిషత్లో మాదిగల ఆత్మీయ సమా వేశం ఉంటుందని ఈ సమా వేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపకులు మందక్రిష్ణ మాదిగ ముఖ్యఅతిది గాహాజ రవుతు న్నారని, కావున ఈ సమాశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపు నిచ్చారు.ఈ మేరకు బుధవారం జగ్జీవన్ రాంనగర్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశమై మాట్లాడారు....అనంతపురంలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయడానికి పలు అంశాలను చర్చించారు. ఎస్సీవర్గీకరణ కోసం 30ఏళ్లు మందిక్రిష్ణ మాదిగ పోరాటాలు చేశారన్నారు. ఈ సమావేశంలో ఎమార్పీఎస్ ధర్మవరంఇన్చార్జ్ బూదెప్ప, నాయకులు బండారు రామాంజినేయులు, గజ్జలరామాంజి, నారాయణ, ఎంఈఎఫ్, ఎంఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌తో వైఎస్ఈఎస్ డైరెక్టర్ భేటీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఉరవకొండ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్ఞానప్రసూనతో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి జయన్న మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తాను కూడా కాళసముద్రం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువు కున్నాను, అదేవిధంగా తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు గురించి మరియు గురుకుల పాఠశాలలో తాను నిర్వహిస్తున్న మోటివేషన్ తరగతులు గురించి అదేవిధంగా తాను గురుకుల పాఠశాలకు డొనేట్ చేస్తున్న వాటి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జయమ్మ, కుళ్ళాయమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి బెలుగుప్ప గ్రంథాలయంలో వారోత్సవాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయంలో గురువారం నుండి వారం రోజులు పాటు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారి ఎ ప్రతాప్ రెడ్డి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14వ తేదీ ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం నిర్వహిస్తామని 15వ తేదీన పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత 16వ తేదీన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను స్మరించుట 17వ తేదీ కవి సమ్మేళనం, సెమినార్లు, రచయితల సందేశాలు 18వ తేదీ విద్యార్థులకు చిత్రలేఖనము, వ్యాసరచన వకృత క్విజ్ మరియు క్రీడపోటీలు 19వ తేదీ మహిళలకు వివిధ కార్యక్రమంలో పోటీలు నిర్వహించుట (రంగవల్లి అల్లికలు) కార్యక్రమం నిర్వహించడం, అనంతరం ముగింపు వేడుకలు నిర్వహిస్తామని ఇన్చార్జ్ గ్రంథాలయ శాఖ అధికారి తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఈ నెల 14నుండి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి హెచ్ నాగరాజు తెలిపారు. బుధవారం జడ్పీ హైస్కూల్, టీచ్ కాన్వెంట్, ప్రధాన ఉపాధ్యాయులు, గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమాల్లో పాల్గొన్న నాయకులను స్మరించుకోవడం, 17న కవి సమ్మేళన సెమినార్లు, 18న వ్యాసరచన పోటీలు, 19న మహిళా సాధికారతపై అవగాహన, 20న వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి వెల్లడించారు.

# ప్రోటోకాల్‌పై నిలదీసిన మండల ప్రధాన కార్యదర్శి

-అధికారిక శిక్షణ తరగతుల బేనర్లో ఎంపి ఫోటో లేదాయే
-అధికారులే రాజకీయాలు చేస్తారా..




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర నిధులతో చేపట్టిన అధికారులు నిర్వహించే ఏ ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపిల ఫోటోలు పెట్టాలన నిబంధన ఉన్నపటికి అధికారులు ఏర్పాటు చేసిన బ్యానరులో యంపి ఫోటో పెట్టకపోవడం పై మండలం తెదేపా ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి అగ్రహారం వ్యక్తం చేశారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్.జి.ఎస్.ఎ) కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించేందుకై నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో అధికారులు ఏర్పాటు చేసిన బ్యానర్ (ఫక్సి) పై హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి ఫోటో లేకపోవడంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, మలసముద్రం సర్పంచ్ భర్త అశ్వర్థరెడ్డి మండల అభివృద్ధి అధికారి నరేంద్ర కుమార్ ను తీవ్ర స్థాయిలో నిలదీశారు. పార్లమెంటు సభ్యుని ఫోటోనే బేనర్లో ముద్రించకపోతే ఎలా అంటూ మండిపడ్డారు. గతంలో సైతం మండల సర్వసభ్య సమావేశ ఆహ్వాన నోటీసులో పార్లమెంటు సభ్యులు పేరు లేకుండా పంపించారని, దీని పైఅప్పట్లోనే తాము మీ దృష్టికి తెచ్చామని, మళ్లీ నిర్లక్ష్యంతో ఇదే తరహాలో వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించడం జరిగింది. 2025 - 2026వ సంవత్సరం ఆర్‌జిఎస్ఏ పై రెండు రోజులు శిక్షణ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం మండలంలోని అందరు ప్రజా ప్రతినిధులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు మండలాధ్యక్షురాలు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు హాజరయ్యారు. శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్న తరుణంలో అధికారుల బ్యానర్ను ముందస్తుగా ఏర్పాటు చేశారు. ఈ బ్యానర్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫోటోలు ముద్రించారు. ఇది గమనించిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి లేచి బేనర్లో పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి ఫోటో ఎందుకు లేదని ప్రశ్నించారు. ఈ బ్యానర్ ఎవరు తయారు చేయించారని నిలదీశారు. కేవలం మంత్రి ఫోటో వేయండి. ఎంపి ఫోటో వేయవద్దని రాష్ట్ర ప్రభుత్వం లేదా పై వారి నుంచే ఏమైనా ఉత్తర్వులు వచ్చాయా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇదే సందర్భంలో వైకాపా మద్దతు సర్పంచులు, కొందరు ఎంపిటిసి సభ్యులు సైతం జోక్యం చేసుకుని అధికారిక కార్యక్రమాల్లో తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని, ఇతర పార్టీల ఎంపిలు ఉన్న సరే.. ప్రోటోకాల్ పాటిస్తారని, అలాంటిది స్వపక్ష పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి ఫోటో లేకపోతే ఎలా అంటూ అశ్వర్థరెడ్డికి మద్దతు పలికారు. దీని పై మండల అభివృద్ధి అధికారి నరేంద్ర కుమార్ మళ్లీ జోక్యం చేసుకుని పొరపాటు జరిగిందని, మళ్లీ ఇలాంటి తప్పిదాలు జరగనివ్వమని చెప్పడంతో అశ్వర్థరెడ్డి శాంతించారు.

# నేటినుంచి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

-విడపనకల్లు శాఖ గ్రంథాలయ పాలకులు శ్రీనివాసులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో నేటి నుంచి 2024 నవంబర్ 20 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యాచరణ వివరాలను గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు బుధవారం విలేకరులకు వెల్లడించారు. 2024 నవంబర్ 14న (నేడు గురువారం) బాలల దినోత్సవం పురస్కరించుకొని ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 15 శుక్రవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత ఉంటుందన్నారు. 16వ తేదీ శనివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, ఐఎన్‌జి వెంకట రమణయ్య తదితరులను స్మరించుకునే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 18 ఆదివారం కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, ఈ నెల 19న సోమవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ, క్విజ్, క్రీడల పోటీలు నిర్వహించనున్నట్లు గుర్తు చేశారు. నవంబర్ 19 మంగళవారం మహిళలకు వివిధ కార్యక్రమంలో ( రంగవల్లి, అల్లికలు) పోటీలు ఉంటాయని చెప్పారు. ఆఖరి రోజు 2024 నవంబర్ 20వ తేదీ బుధవారం డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలకు విద్యార్థులు, పాఠకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## శోభాయమానంగా

# తొలిశాంభాదేవి రథోత్సవం

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోపిందేవరపల్లి గ్రామంలో వెలిసిన తొలిశాంభాదేవి బ్రహ్మరథోత్సవం బుధవారం ఉదయం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకం అలంకరించి విశేషంగా పూజలు చేసారు. అనంతరం అమ్మవారిని గ్రామ పెద్దలు దేవాలయం నుండి రథోత్సవం వరకు పల్లకి సేవలో రథోత్సవంను వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా మరబొమ్మలు, ఉజ్జాలు, డ్రమ్స్, మహిళా వీరగాసే నృత్య బృందం, మేళతాళాలతో కన్నులవిందుగా నిర్వహించారు. ఈ రోథత్సంను ఆలయం నుండి శిరివరంకు వెళ్లే రోడ్డు వరకు ఊరేగింపు చేశారు. కార్యక్రమంకు ముందుగా దీపారాధన, మహాగణపతిపూజ, స్వస్తివాచన, దేవానందీ. రక్షాబంధన, రుత్వుగ్వరణం, నంచగవ్యం, కలకస్థాపన, నవగ్రహారాధన, పంచామృతాభిషేకం, అగ్నిప్రతిష్టాపన, గణపతి, నవగ్రహ, లక్ష్మీనారాయణ, మహాలక్ష్మి స్వరూపిణి, తులసీదేవి ఆవాహన, మహాపూర్ణాహుతి, మహానివేదన, మహామంగళారతి, తదితర ప్రసాద వినియోగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేత్రావతి, గ్రామ పెద్దలు ప్రభాకర్ గౌడ్, వెంకటప్ప, అశ్వర్తప్ప, రేవంత్, అనిల్ కుమార్, బిజెపి అధ్యక్షుడు నరసింహామూర్తి చల్లపల్లిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలకు

# అండగా రంగయ్య ఉన్నాడు

-టీవీ9 అసత్య ప్రచారం వద్దు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య తమకు ఎల్లపుడు అందుబాటులో ఉన్నారని ఆయనపై టీవీ9 ప్రసారం చేసిన వ్యాఖ్యలు తప్పని పలువురు వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీ నాయకులకు అండగా రంగయ్య అందుబాటులో లేరని టీవీ9లో వార్త ప్రసారం కావటాన్ని మండల వైసీపీ నాయకులు తప్పుపట్టారు. బుధవారం మండల కేంద్రంలోని వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి స్వగృహంలో జడ్పిటిసి రాధాస్వామి, వైసీపీ సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కేంచంపల్లి పాలాక్షి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయ కర్తగా, ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగయ్యను పంపారని ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాతకూడా తమ సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య నియోజకవర్గ కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారని, కార్యకర్తలకు ఇబ్బందులువస్తే అక్కడికి వెళ్లి అధైర్యపడొద్దు అండగా నేనున్నానంటూ వారితో మాట్లాడి ఆసమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని, ఎన్నికల తర్వాత మలయనూర్ పంచాయతీలో ఓకార్యకర్తను పరామర్శించడానికి అధికారుల నుండి ఇబ్బందులు ఎదుర్కొన్ని వారి ఇంటికి వెళ్లి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన తమనేత రంగయ్య మండలంలో వైసిపి కార్యకర్తలకు జరుగుతున్న ఇబ్బందులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ మాలో ఒకడిగా కార్యకర్తలుకు అందుబాటులో ఉన్నారని తమకుఎలాంటి నాయకత్వం ఇబ్బందిలేదు. అయితే టీవీ9 తప్పుడు వార్తలుప్రసారం చేయడం తగదని టీవీ9పై రాష్ట్రప్రజల్లో ఉన్న మంచి పేరుని ఇలాంటి తప్పుడు ప్రసారాల వల్ల దిగజారే ప్రయత్నం చేసుకోవద్దని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సింమైనార్టీ జిల్లా నాయకులు అతావుల, సింగల్ విండో చైర్మన్ వన్నూర్ రెడ్డి, సర్పంచులు గంగాధర్, మారుతీశ్వరి రామమూర్తి, ఎంపిటిసి గంగమ్మ హనుమంతరాయుడు, వార్డ్ మెంబర్ మంజునాథ్, వైసిపి నాయకులు మండలపల్లి భీమప్ప, ఎనుములదొడ్డి విజయ్ కుమార్, నేతి మల్లికర్జున, మాజీ డీలర్ కృష్ణారెడ్డి, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మణమూర్తి, కురుబ రేవన్న, పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి శాఖ గ్రంథాలయము నందు ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములను జయప్రదం చేయాలని గ్రంథాలయ అదికారి సి జయసింహ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. అయన మాట్లాడుతూ 14వ తేదిన బాలల దినోత్సవము, 15వ తేదిన పుస్తక ప్రదర్శన, 16 వ తేదిన గ్రంథాలయంలో పాల్గొన్న ప్రముఖులు డా యస్ఆర్ రంగనాథన్, పొతురి నాగభుషనం, అయ్యంకి వెంకటరమణయ్య మెదలగు వారిని స్మరించుట 17వ తేదీన కవి సమ్మేళనము, సెమినార్లు, రచయితల సందేశములు 18వ తేదీన పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ, మరియు క్రీడల పోటిలు 19 వతేదిన మహిళ దినోత్సవం 20వ తేదిన డిజిటల్ గ్రంథాలయముల పై విధ్యార్ధిని, విద్యార్థులకు అవగాహన మరియు గెలుపొందిన విధ్యార్ధిని, విధ్యార్థులకు బహుమతులను ప్రాధానం చేయడం, జాతీయ గ్రంథాలయ వారోత్సవముల ముగింపు కార్యాక్రమం నిర్వహించడమైనది. కావున పాఠశాల విధ్యార్థిని, విధ్యార్థులు, గ్రంథాలయ పాఠకులు మరియు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలని కోరారు.

## సజావుగా మండల సర్వసభ్య సమావేశం




**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం స్థానిక మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశమును బుధవార మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రత్నమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ నాగభూషణం, వైస్ ఎంపిపి రాచపల్లి రఘునాథ్ రెడ్డి, ఎంపీడీఓ సరస్వతి, డ్యుప్యూటీ తాహశిల్దార్ (సివిల్ సప్లై) ఆరతి, ఏఓ సురేంద్ర హాజరయ్యారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు పలు అభివృద్ధి అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాదేశిక సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సర్పంచులు సమావేశమునకు హాజరయ్యారు. మండలములోని వివిధ శాఖాధికారులు నివేదికలతో హాజరయ్యారు.



## మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలి : ఎస్‌టియు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వం చేపట్టిన పురపాలక నగరపాలక ఉపాధ్యాయుల పదోన్నతులు షెడ్యూల్ మేరకు నిర్వహించాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర మున్సిపల్ కమిటీ కన్వీనర్ డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురం కార్పొరేషన్ లోని వివిధ పాఠశాలలో సమస్యల సేకరణ- సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పురపాలక, నగరపాలక ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ ఇదివరకే వచ్చినందున ప్రధానోపాధ్యాయుల తోపాటు, పాఠశాల సహాయకుల పదోన్నతులు షెడ్యూల్ మేరకు చేపట్టాలని తెలిపారు. చాలా సంవత్సర తర్వాత పురపాలక, నగరపాలక ఉపాధ్యాయుల పదోన్నతులను చేపట్టుతున్నందున ఆలస్యం లేకుండా జరపాలని, మొత్తం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఆర్డిఎంఏ వారు పదోన్నతి ప్రక్రియలో ఎక్కడ రోస్టర్ ఆగిందో రికార్డులను పరిశీలించి దాని కొనసాగించాలని, ఇదివరకే ఇతర మేనేజ్మెంట్లో ఉపాధ్యాయులు ఎవరికైనా రోస్టర్ పాయింటు కేటాయించి ఉంటే వాటిని ఒక సంవత్సరం పైగా కాలం అయింది కాబట్టి రద్దు పరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, సురేష్ కుమార్, ఎస్ టి యు నగర నాయకులు నర్సింహులు, కృష్ణమూర్తి నాయుడు, వేణుగోపాల్, నౌషాద్, రమేష్, మల్లికార్జున వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలి : ఎస్‌టియు



మడకశిర మేజర్ న్యూస్: ప్రభుత్వం పే రివిజన్ కమిషన్ అమలు చేసే లోపుగా మద్యంతర భృతి ప్రకటించాలని ఎస్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ నాయుడు డిమాండ్ చేశారు.మడకశిర, గౌడనహల్లి ,హారే సముద్రం, ఆమిదాల గొంది, జిల్లేడుగుంట,వైబిహల్లి, టిడిపల్లి తదితర పాఠశాలల్లో సభ్యత్వాన్ని ప్రారంభిస్తూ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని,కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ పరిరక్షణకు నడుంబిగించాలని. విద్యాశాఖ మంత్రి లోకేష్ బాధ్యత తో చక్కదిద్దాలని తెలియజేశారు. ఉపాధ్యాయులకు బోధ నేతర పనులు అప్పగించకూడదని యాప్ ల భారము తగ్గించాలని 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గోబ్రేనాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదినారాయణ,మడకశిర అధ్యక్షుడు తిప్పేస్వామి, రొళ్ళ అధ్యక్షులు ఉదయ్ కుమార్, గుడిబండ అధ్యక్షుడు నాగరాజు, విష్ణు,మంజునాథ్ , రవికుమార్,సాయిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 57వ గ్రంథాలయ వారోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండలం కేంద్రంలోని గ్రంథాలయములో ఈ నెల 14నుండి 20వ తేదీ వరకు స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు జరుగనున్నట్లు గ్రంథాలయ అధికారిణి కె. యం. శిరీష తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గోడ పత్రికలను ఎంపీడీఓ యోగానందరెడ్డి , డీల్ డి వో లలితా బాయి , ఈవోఆర్ డి దామోదరమ్మ , సుజాత జూనియర్ అసిస్టెంట్ ఆవిష్కరించారు.అనంతరం ఆహ్వాన పత్రికను గ్రంథాలయ అధికారి శిరీష వారికి అందజేసి వారోత్సవాల కార్యక్రమ వివరాలను వెల్లడించారు, 14న ప్రారంభ వేడుకలు,బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన మరియు పుస్తక పతన ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న నాయకులను స్మరించుకోవటం, 17న కవిసమ్మేలనం సెమినార్లు రచయితల సందేశాలు, 18నవిద్యార్థులకు వ్యాసరచన,వకృత్వపోటీల నిర్వహణ, 19న మహిళా సాధికారత పై అవగాహన,20 న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన, చదవడం మాకిఇష్టం, ముగింపు వారోత్సవాలు బహుమతుల ప్రదానం జరుగుతాయని గ్రంథాలయ అధికారి శిరీష తెలిపారు.



# ఆన్‌లైన్ పనులతో బోధనకు ఆటంకాలు వద్దు : ఎస్‌టియు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** పాఠశాల స్థాయిలో బోధనకు ఆటంకం కలిగిస్తున్న వివిధ రకాల యాప్ లతో, ఆన్ లైన్ పనులను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్నత,ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాల లో ఎస్ టి యు సభ్యత్వ నమోదును చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల లో నిత్యం ఉపాధ్యాయులు బోధనేతర పనుల తో సతమతమవుతూ బోధనకు దూరమౌతున్నారని తెలిపారు. రకరకాల యాప్ లు డిజిటల్ పనుల వలన బోధన కుంటుపడుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాల లోకి వచ్చిన వెంటనే ఫేషియల్ అటెండె నెన్స్, విద్యార్థుల హాజరు కు సంబంధించిన వివరాలు యాప్ లో నమోదు చేయాలి. విద్యార్థుల హాజరు ను ఉదయం 9.30 లోపు యాప్ లో నమోదు చేయాల్సి ఉంది, ఇది ముగిసిన తర్వాత మరుగుదొడ్ల తనిఖీ ఫామ్ పూర్తి చేసి ఆన్లైన్లో సమర్పించాలి ,మరుగుదొడ్లకు సంబంధించిన ఫొటోల ను సమీప సచివా లయ వెల్ఫేర్ అసిస్టెంట్, స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉన్నా , అధిక శాతం పాఠశాలల్లో ఆ పనికూడా ఉపాధ్యాయులు చేయవలసిన దుస్థితి ఏర్పడింద ని వాపోయారు.బియ్యం, చిక్కీలు, గుడ్లు ,రాగి జావ సంబంధించి యాప్ లో అప్లోడ్ చేయడం, విద్యార్థుల అసెస్మెంట్ టెస్ట్ మార్కులను ప్రతి తరగతి ఉపాధ్యాయుడు 'ఫేషియల్ అటెండెన్స్' యాప్లో ఎంటర్ చేయాలని, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన ఐఎం ఎంఎస్ యాప్ లో గుడ్లు, చిక్కీస్, భోజనం వడ్డింపు తదితర వివరాలు అప్లోడ్ చేయాలని ఇలాంటి బోధనేతర పనుల తో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్ చేయవలసిన పనులన్నీ ఉపాధ్యాయులతో చేయించడం ఏమిటని ప్రశ్నించారు. మరోవైపు అపార్ ఐడీలు సృష్టించమని ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావడం సరికాదని తెలిపారు. ఆపార్ కార్డు జారీ ప్రక్రియలో ఆధార్ వివరాలు, స్కూల్ రికార్డుల్లో ఉన్న వివరాలు సరిపోలక పోవడంతో ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారిందన్నారు.ఆధార్ వివరాలు అప్డేట్ కోసం తల్లిదండ్రులు, పిల్లలు ఆధార్ సవరణ కేంద్రాలు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. విద్యార్థుల ఆధార్ వివరాలు సరిదిద్దుకునేందుకు ప్రతి ఉన్నత పాఠశాలలోనూ ఆధార్ సవరణ కేంద్రాలను ఏర్పాటు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను వివిధ రకాల రెసిడెన్షియల్ శిక్షణ తరగతులను నిర్వహిస్తూ బోధనకు దూరం చేయడం సబబు కాదని తెలిపారు. వివిధ రకాల యాప్ లను రద్దుచేసి ఆన్లైన్ పనుల నిర్వహణకు ప్రతి పాఠశాలలో డిజిటల్ అసిస్టెంట్ ని నియమించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేయాలి. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలి, 117 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సి లర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీప్రసాద్, మండల ప్రధాన బాధ్యులు శ్రీనివాసులు, సుభహాన్ తదితరులు పాల్గొన్నారు.

# కానరాని శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకల ఏర్పాట్లు.!

### - సమీక్షకే పరిమితమైన ప్రజా ప్రతినిధులు-అధికారులు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి లో శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలు మరో ఐదు రోజులలో ప్రారంభం కానుండగా ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి ఏర్పాట్లు కనిపించడం లేదు. సత్యసాయిబాబా జయంతిని పురస్కరించుకొని పట్టణ పరిధిలోని ప్రధాన రహదారితో పాటు పుట్టపర్తికి వచ్చే రహదారులపై ఏర్పడ్డ గుంతలను పూడ్చడం, మరమ్మతులు చేయడం లాంటివి ముందస్తుగా చేపట్టేవారు. రహదారులపై ఏర్పడ్డ మట్టిని తొలగిస్తూ శుభ్రం చేయడం లాంటి పనులను ముందుగా చేపట్టే అధికారులు ఈ ఏడాది వాటి గురించి ఆలోచించే పరిస్థితి కూడా కనిపించడం లేదు. పుట్టపర్తి నుంచి వెస్ట్ గేట్ మీదుగా బైపాస్ రహదారికి వెళ్లే మార్గం గుంతల మయం అయింది. గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ రహదారిని పునరుద్ధరించకపోవడంతో ఈ ప్రాంతంలో ప్రయాణాలు ఇబ్బందిగా పరిణమించాయి. పుట్టపర్తికి వచ్చే పలు రహదారులు దెబ్బతిన్నప్పటికీ వాటిని పునరుద్ధరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పుట్టపర్తి లో ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ సమస్య పట్టణ వాసులను ఇబ్బందులకు గురి చేస్తోంది. పట్టణంలోని పలు వీధులలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట డ్రైనేజీ మ్యాన్ హోల్ ద్వారా మురికి నీరు రహదారులపై ప్రవహిస్తుండడంతో పట్టణవాసులు వాటి నుంచి వచ్చే దుర్గంధాన్ని భరించలేకపోతున్నారు. డ్రైనేజీ నీరు రహదారులపై ప్రవహించకుండా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు ప్రతిరోజు అధికారులకు పలుమార్గాల ద్వారా విన్నవించుకుంటున్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో హైమాక్స్ లైట్లతో పాటు వీధి దీపాలు చాలా వరకు వెలగడం లేదు. సత్య సాయి బాబా జయంతి వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉండగా వీధి దీపాలను పూర్తిగా పునరుద్ధరించడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులతో పాటు వీధులలో చెత్తను సక్రమంగా తరలించకపోవడంతో వాటి నుంచి వచ్చే దుర్వాసన భరించలేక ప్రజలతో పాటు సత్యసాయి భక్తులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. జయంతి వేడుకలకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు తాత్కాలిక మరుగుదొడ్ల తో పాటు మంచినీటి సౌకర్యం, ఆరోగ్య శిబిరాలు తదితర వాటిని ఏర్పాటు చేయించాల్సిన అధికారులు నేటి వరకు ఎలాంటి పనులు ప్రారంభించడం లేదు. పట్టణంలోని డిఆర్డిఏ కార్యాలయం నుంచి మామిళ్ళకుంట క్రాస్ వరకు రహదారి మధ్యన కల డివైడర్ పై పిచ్చి మొక్కలతో పాటు గడ్డి ఏపుగా పెరిగి అపరిశుభ్రంగా మారగా వాటిని తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. జయంతికి రెండు రోజులు ముందు కొంతమంది కూలీలను ఏర్పాటు చేసుకొని మమ అనిపించడం అధికారులకు అలవాటుగా మారిందని పట్టణవాసులు వాపోతున్నారు. మున్సిపాలిటీలో అవసరమైన సిబ్బంది ఉండగా వారితో డివైడర్ల మధ్యన కల గడ్డిని, ముళ్ళకంపలను తొలగించాల్సిన అధికారులు లు తూతూ మంత్రంగా పనులు చేయిస్తూ జయంతికి ముందు కూలీలను ఏర్పాటు చేసి వారి పేరుతో అధిక బిల్లులను డ్రా చేసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పది రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో సత్యసాయి బాబా జయంతి ఏర్పాట్లపై ముందస్తు సమీక్ష నిర్వహించారు. సమీక్ష నిర్వహించినప్పటి నుంచి అధికారులు నేటికీ జయంతికి సంబంధించిన ఏర్పాట్లు చేయడంలో ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.

## వివాహానికి ముంటిమడుగు ఆర్థిక సహాయం

గార్లదిన్నె మేజర్ న్యూస్ : న్యూస్ మండలం లో నివాసముంటున్న మురళి కూతురు నందీశ్వరి వివాహనికి రూ.10వేల ఆర్థిక సహాయన్ని అందజేసినముంటిమడుగు కేశవరెడ్డి.. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందం గా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆవుల కృష్ణయ్య, వెంకటేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాప్రభో.. ఈ ఉపాధ్యాయుడు మాకు వద్దు!!





**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు బడే నాయక్ తాండ లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శంకర్ నిత్యం మద్యం మత్తులో పాఠశాలకు వస్తున్నారు. బుధవారం ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఆ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఆర్. ఉమాదేవి భాయి మాట్లాడుతూ గత కొంతకాలంగా ఉపాధ్యాయుడు శంకర్ మద్యం మత్తులో పాఠశాలకు వస్తున్నాడన్నారు. ప్రతి నెల 1వ తారీకు నుంచి 5వ తారీఖు వరకు పాఠశాలకు రాడని సమీపంలోనే తన నివాసం ఉండడంతో పేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేస్తున్నాడన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు వల్ల విద్యార్థుల జీవితం నాశనం అవుతుందని చైర్మన్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులను వివరణ అడగగా మా సార్ మద్యం సేవించి పాఠశాలలో నిద్రిస్తాడని, అలాగే ప్రతి ఒక్కరికి ఐదు రూపాయలు చొప్పున డబ్బులు ఇచ్చి ఎవరైనా వచ్చి అడిగితే తాను లేడని మీటింగుకు వెళ్లాడని చెప్పమంటున్నాడన్నారు. ప్రస్తుతం అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు వెంకటనాయుడు మాట్లాడుతూ, తాను శంకర్ నాయక్ గతంలో ఈ పాఠశాలలో విధులు నిర్వహించే వారిని, ప్రస్తుతం సర్ ప్లేస్ పద్ధతిలో తనను మున్సిపాలిటీలోని కర్ణాటక నాగేపల్లి కి బదిలీ చేశారని అయితే ఎంఈఓ ఖాదర్ వలీ ఆదేశాల మేరకు ప్రస్తుతం తాను ఇక్కడికి వచ్చి పిల్లలకు ఎలాంటి ఆటంకం జరగకుండా విధులు నిర్వహిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై ఎంఈఓ ఖాదర్ వలీ ని వివరణ కోరగా సదరు ఉపాధ్యాయుడు శంకర్ నాయక్ పై ఇదివరకే ఆరోపణలు రావడంతో నివేదికలు సిద్ధం చేసి డిఇఓ కు రిపోర్ట్ పంపామన్నారు. ఇప్పుడు మరోసారి ఆరోపణలు రావడంతో రెండవసారి రిపోర్ట్ పంపుతున్నామన్నారు.

# అంకెల గారడి బడ్జెట్ తప్ప..
# చేతి వృత్తిదారులకు ఒరిగిందేమీ లేదు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** బిసి, ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ సంక్షేమం పేరుతో రాష్ట్ర బడ్జెట్ లో చేసిన కేటాయిపు అంకెల గారడీ తప్ప... చేతి వృత్తిదారులకు ఒరిగిందేమీ లేదని... ఏపీ చేతి వృత్తి దారుల సమాఖ్య  రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు విమర్శించారు. బుధవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో చేతి వృత్తి దారుల సమాఖ్య ఎపి రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి. లింగమయ్య, గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్ల పోతులయ్య లతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కె. రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రవేశ పెట్టిన బడ్జెట్ రూ .2,94,000లక్షల  కోట్ల అంచనా తో రూ. 2,41,000లక్షల అంచనా వ్యయం తో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బి సి లకు రూ. 39,007కోట్లు, ఎస్ సి లకు రూ. 18,497కోట్లు, ఎస్ టి లకు  రూ. 7,557కోట్లు, మైనార్టీ లకు రూ. 4376కోట్లు మొత్తం రూ. 69,437కోట్లు బడ్జెట్ లో 3.47%మాత్రమే రాష్ట్ర జనాభా లో 30% వున్న ఈ సామాజిక వర్గాల సంక్షేమము కోసం దేనికి కేటాయిస్తున్నట్లు స్పష్టం గా ప్రకటించలేదన్నారు. జనాభా ప్రాతిపదిక పై వృత్తి దారులకు ఏవిధంగా ఖర్చు చేస్తారో కూడా తెలపలేదన్నారు. మా ప్రభుత్వం వెనుక బడిన, దళిత, గిరిజన, మైనార్టీ లకు పెద్ద పీఠ వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న వాగ్దానాలకు, ఆచరణకు ఎంతో తేడా ఉందన్నారు. ఈ సామాజిక వర్గ చేతి వృత్తి దారులను అంకెలతో మభ్య పెట్టి మోసగించడం తప్ప మరొకటి కాదని ఆయన విమర్శించారు. ఈ  సమావేశం లో చేతి వృత్తి దారుల సమాఖ్య అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి సివి హరికృష్ణ, రజక సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు సి. నాగప్ప, నగర నాయకులు గోవిందరాజులు పాల్గొన్నారు.




# ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**– మహాసభల కరపత్రాలను విడుదల చేసిన నియోజకవర్గ సిపిఐ సెక్రెటరీ పవిత్ర. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి**

మడకశిర మేజర్ న్యూస్:  అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49 వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ  సెక్రటరీ పవిత్ర తెలిపారు. స్థానిక పట్టణంలోని బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో  ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు వారు  విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా  వారు మాట్లాడుతూ , భారతదేశా నికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ కీలకపాత్ర పోషించిందన్నారు. అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు విజయనగరం వేదిక కానుందనన్నారు. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని ఈ కార్యక్రమంలో భాగంగా వారు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యా వ్యవస్థ ను ఎప్పటికప్పుడు సరైన గాడిలో పెట్టేందుకు అఖిలభారతం విద్యార్థి ఫెడరేషన్ సంఘం ఎన్నో పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా ఈ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని సిపిఐ పార్టీ సెక్రెటరీ పవిత్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, సంఘం సభ్యులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ, ఎస్టీల్లో సామాజిక చైతన్యంకై పోరాటం చేస్తాం

**– యాడికిలో జేఏసీ కార్యాలయం ప్రారంభించిన సాకే హరి**

యాడికి, మేజర్ న్యూస్ : ఎస్సీ, ఎస్టీలలో సామాజిక చైతన్యం తీసుకోని రావడమే తమ ప్రధాన కర్తవ్యమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. బుధవారం యాడికి మండల కేంద్రంలో జే ఏ సీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక ముఖ్య నాయకులు పాండు శ్రీరాములు, బండి మహేష్, గడ్డం బద్రి, చుట్ట బాబులతో సాకే హరి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులను అడ్డుకోవడానికి పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ఓటర్లుగా వాడుకొని మోసం చేయడం రాజకీయ పార్టీల వారికి పరి పాటిగా మారిందని వాపోయారు. మహిళలపై జరుగతున్న దారుణాలు మరీ ఘోరమని ఎంత కాలం భరిస్తూ బతకాలనీ ప్రశ్నించారు. అనంతరం గ్రామ, మండల, నియోజకవర్గం కమిటీ లు ఏర్పారాచాలని సూచించారు. పెద్దవడుగూరు, యాడికి, పెద్ద పప్పురు కమిటీలను ఎంపిగా చేశారు. ఈ కార్యక్రమంలో మేకల మహేంద్ర, చుట్ట రాజా రామప్రసాద్, కుళ్లాయప్ప, రాజా శేఖర్, నాగరాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లాలో విస్తృతంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించేవారిపై పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం సాయంత్రం పోలీసులు రోడ్డుపైకి వచ్చి విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రధాన రహదారులు, హైవేలు, ముఖ్యమైన కూడళ్లలో వాహనాలు తనిఖీ చేశారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు. పోలీసులు గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై పోలీసులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. పాత నేరస్తుల వద్దకు వెళ్లి వారి యొక్క జీవిత పరిస్థితులపై ఆరా తీశారు. మంచి నడవడికతో నడుచుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. డ్రోన్ కెమెరాలతో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఉంచారు. ఎటువంటి గొడవలకు వెళ్లకుండా జీవించాలని, కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# నగరంలోని మారుతీ నగర్‌లో భర్తపై భార్య వారి కుటుంబ సభ్యులు దాడి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని మారుతీ నగర్ లో నివాసం ఉంటున్న పవన్ కుమార్ పై అతని భార్య శివకుమారి, బావమరిది భాస్కర్  దాడి చేసి గాయపరిచిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. దీంతో అతనిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐ మద్దిలేటికి సన్మానం



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు ఎస్సైగా పనిచేస్తున్న మద్దిలేటి బదిలీపై హిందూపురం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కి వెళ్తున్నారు. బుధవారం బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐ ని ఎస్సై వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పూల మాలలు దృశ్యాల ువలతో ఘనంగా సన్మానించారు. ఏఎస్ఐ మద్దిలేటి మండల ప్రజలకు అందించిన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

తలుపుల, మేజర్ న్యూస్ : మండలంలోని ఉడమలకుర్తి పంచాయతీ సోమలమాండ్లపల్లి గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై సి ఎస్ ఏ సంస్థ ఎన్.ఎఫ్ శ్యామల అవగాహన కల్పించారు. వ్యవసాయ రైతులు కెమికల్స్ వాడటం వల్ల జరిగే నష్టాలను వివరించడంతో పాటు సేంద్రియ వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. అలాగే భూమి లో ఉన్నటువంటి సూక్ష్మజీవులు పోషక శాతం లోపించడానికి కెమికల్స్ వాడడమే అని వివరించారు. కెమికల్స్ తగ్గించి దిబ్బ ఎరువు, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం , వేప నూనె, కానుగ నూనె, వేప చెక్క, కానుగా వంటివి భూమిలో వాడడం వల్ల పోషక శాతం పెరగడంతో పాటు సూక్ష్మజీవులు పెరుగుతాయని, పురుగు లను, తెగుళ్ల ను నివారించుకోవచ్చు అన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా పండించే పంట కూడా మనం తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. నీరు ఎక్కువగా వృధా చేయకుండా తగినన్ని పంటలకు పెట్టుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సి ఆర్ పి కేవీ రమణ, బి ఓడి కే.వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

## కరాటేలో కదిరి విద్యార్థుల ప్రతిభ



కదిరి, మేజర్ న్యూస్: హిందూపురం లో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పార్టీలో కలిసి పట్టణానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి నట్లు కరాటే మాస్టర్ శిక్షావలి తెలిపారు. సెయింట్ థామస్ స్కూల్ విద్యార్థులు డింబు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని వర్షిత, సోనీ బాయి, దీపిక, విద్యార్థిని సమీరారెడ్డి, రాహుల్, బాలుర పాఠశాల విద్యార్థి నూర్ మహమ్మద్ బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. అలాగే కె ఎన్ ఎల్ పాఠశాల విద్యార్థి ప్రజ్ఞష్ కాంస్య పతకం, బ్లూ మూన్ పాఠశాల విద్యార్థి పునీత్ కాంస్య పథకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్ఎంలు, పాఠశాలలు చైర్మన్, తల్లిదండ్రులు అభినందించారు.

## మహిళా అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక వెలుగు మహిళా శ్రీనిధి కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో మునెప్ప అధ్యక్షతన వయోజన విద్యా వాలంటీర్ల కు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అక్షరాస్యత కార్యక్రమం పై ఒక రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబం అన్ని విధాలుగా అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మండలం లో మహిళా అక్షరాస్యత చాలా తక్కువగా ఉందని వాలంటీర్లు పదిమంది వయోజనులకు మూడు నెలలపాటు చదువు నేర్పించాలని తెలిపారు. అలాగే యువజన విద్య సూపర్వైజర్ వరప్రసాద్ మాట్లాడుతూ మండల అక్షరాస్యత సదం 57.87 గా ఉందని 46.16 గా ఉందని దీనిని 100 శాతం విజయవంతం చేయాలని తెలిపారు. కేరళ రాష్ట్రంలో 100% అక్షరాస్యత సాధించిందని అదేవిధంగా రాష్ట్రంలో కూడా అక్షరాసులను పెంచి ఆర్థిక సామాజిక పురోగతికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ జిలాన్ భాష, ఏ పి ఎం భారతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల ప్రతినిధులు ముని రత్నమ్మ విమలమ్మ, వాలంటీర్లు, యానిమేటర్లు, క్లస్టర్ సీసీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# ప్రశ్నించే హక్కును కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

**- నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రాష్టంలో రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రశ్నించే హక్కును కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు తన ఛాంబర్ లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో టీడీపీ,బీజేపీ, జనసేన నేతలతో పాటు ఆ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని మాటలు చెప్పి ప్రజలను మోసం చేసారన్నారు.150 రోజుల కూటమి పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రోజుకొక డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. వరదలు వివాదం,లడ్డు వివాదం, ఋషికొండ వివాదంతోపాటు చివరకు కుటుంభం వివాదాన్ని కూడా డైవర్ట్ పాలిటిక్స్ కోసం వాడుకున్న చరిత్ర కూటమి నేతలకు మాత్రమే దక్కిందని ఆయన విమర్శించారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తుంటే సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. దేశంలో సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని విమర్శించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తమ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన భరోసా,ధైర్యంతో కూటమి నేతల అక్రమాలను వైసీపీ సోసియల్ మీడియా కార్యకర్తలు ప్రశ్నిస్తూనే ఉంటారని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా పోలీసు అధికారులు కూడా హైకోర్టు నిబంధనలు ఉల్లంగిస్తూ అక్రమంగా వైసీపీ సోసియల్ మీడియా కార్యకర్తలను నిర్బంధిస్తున్నారని అధికారం ఎవరికీ శాస్వితం కాదు అని గుర్తించి నిబంధనల మేరకు నడుచుకోవాలని ఆయన సూచించారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏ విధంగా అమలు చేశారో, నేడు కూటమి నేతలు హామీలు అమలు చేయకుండా ప్రశ్నించిన వారిపై ఏ విధంగా అక్రమ కేసులు నమోదు చేస్తున్నారో ప్రజలు అంతా గమణిస్తున్నారని సరైన సమయంలో కూటమి నేతలకు బుద్ది చెపుతారని ఆయన హెచ్చరించారు.

# దొంగతనం జరిగిందని ఫిర్యాదిచ్చిన 48 గంటల్లో ఛేదింపు...

- మొత్తం సొత్తులు రికవరీ – పరిచయస్తులే దొంగలు... నమ్మించి నగలు చోరీ చేసినా అనంతపురం టూటౌన్ పోలీసులు వదల్లేదు
- ముగ్గురి అరెస్టు... రూ . 15 లక్షల విలువ చేసే 21 తులాల బంగారు నగలు స్వాధీనం
- పుట్టింటి వారు కానుకగా ఇచ్చిన నగలు చోరీకీ గురైనా పోలీసులు రికవరీ చేసివ్వడంతో హర్షం వ్యక్తం చేసిన బాధితులు
- టూటౌన్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని కృపానందనగర్ లో ఉంటున్న ఓ ప్రభుత్వ టీచర్ ఇంట్లో గత నెల చివరి వారంలో దొంగతనం జరిగింది. 21 తులాల బంగారు నగలు చోరీ అయినట్లు రెండ్రోజుల కిందట గుర్తించి అనంతపురం టూటౌన్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై కేసు %జతీ.చీూ 158/2024 ఖ/ం 305(ఛ) దీచీూ% ఆక్ట్ గా నమోదు చేసిన సి.ఐ ఎం.శ్రీకాంత్ దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో ... ప్రధాన నిందితుడు విజయ్ కుమార్ సింగ్, వయస్సు 41 సంవత్సరాలు, బీహార్ రాష్ట్రము అయితే ప్రస్తుతం స్థానిక అరవింద నగర్ లో నివాసముంటున్నారు. పచ్చబొట్లు రాస్తూ జీవనం గడుపుతున్నాడు. సదరు టీచర్ కుటుంబంతో ఇతనికి మరియు ఇతని భార్య కుమారి నైనాలకు పరిచయం ఉంది. అప్పుడప్పుడు సదరు ఉపాధ్యాయుడి ఇంటికి వెళ్లొచ్చేవారు. ఆ ఇంట్లో బంగారు నగలు ఉండటాన్ని గమనించి గత నెల చివరి వారంలో 21 తులాల బంగారు నగలు ఉన్న బాక్సును విజయకుమార్ సింగ్ ఎత్తుకెళ్లాడు. ఈ బంగారాన్ని ఈ ఇద్దరితో పాటు గార్లదిన్నె మండలం ముకుందాపురంకు చెందిన జెన్నె వనూర్ స్వామిలు ఓ ప్రయివేట్ బ్యాంకులో తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్నారు.ఇదిలా ఉండగా... తమ ఇంట్లో ఉంచిన 21 తులాల బంగారు నగలు బాక్సు చోరీకు గురైనట్లు గుర్తించి టూటౌన్ లో ఫిర్యాదు చేశారు. ఈకేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సి.ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి ఫిర్యాదు ఇచ్చిన 2 రోజుల్లో ఛేదించి విజయకుమార్ సింగ్, కుమార్ నైనా మరియు జెన్నె వన్నూరుస్వామి లను అరెస్టు చేశారు. పుట్టింటి వారు కానుకగా ఇచ్చిన నగలు చోరీకీ గురైనా పోలీసులు రికవరీ చేసివ్వడంతో సదరు ఉపాధ్యాయుడి భార్య హర్షం వ్యక్తం చేశారు. టూటౌన్ సి.ఐ శ్రీకాంత్ రుషేంద్ర బాబు, శ్రీనివాసులు, తిరుపతయ్య, అమర్, వేణు గోపాల్, సుధాకర్ , సిబ్బందిని జిల్లా ఎస్పీ శ పి.జగదీష్ అభినందించారు.

# పోసాని కృష్ణ మురళిపై టిఎన్టియుసి నాయకులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** సినిమాలలో క్యారక్టర్ నటుడుగా వేషాలు వేసుకునే పోసాని కృష్ణమురళి నిన్నటి రోజున మాట్లాడుతూ టీవీ 5 ఛైర్మన్ , తిరుమల తిరుపతి దేవస్థానముల బోర్డు ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు ని చెప్పలేని భాషలో దూషించారు. ప్రజల గొంతుకగా అనునిత్యం ప్రజా సమస్యలను వెలుగులోనికి తీసుకుని వస్తూ సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్న టీవీ 5 ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు ని అసభ్య పదజాలంతో దూషించినందున అతనిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాము. యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్ల మంది శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న టీటీడీ ఛైర్మన్ గా ఉన్న వ్యక్తిని ఉద్దేశించి అమ్మాయిలతో సంబంధాలున్నాయంటూ మాట్లాడడమంటే దేవస్థానం ప్రతిష్టను మసకబార్చాలని చేసే కుట్రలో భాగంగానే పోసాని కృష్ణమురళి ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. హిందువుల మనోభావాలను రెచ్చగొట్టి సౌభ్రాతృత్వాన్ని చెడగొట్టాలని కంకణం కట్టుకున్న పోసాని కృష్ణమురళి నోటికి అడ్డుకట్ట వేయకపోతే అల్లర్లకు ఆజ్యం పోస్తాడు. బీ.ఆర్.నాయుడు వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న పోసాని కృష్ణమురళి పై కఠినమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రార్థిస్తున్నాము. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న పోసాని కృష్ణమురళి ని కఠినంగా శిక్షించాలని కోరుతున్నాము. తెలుగుదేశం పార్టీ అధినేత ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పైన, తెదేపా యువనాయకులు మంత్రి లోకేశ్పై న అవే ఆరోపనలు,చౌకబారు వ్యాఖ్యలు, ప్రభుత్వ ప్రతిష్ఠ మంట కలిసేలా అసత్య ఆరోపణలు చేస్తున్నపోసాని కృష్ణ మురళి పై చట్ట పరమైన చర్యలు తీసుకునా మాకు న్యాయం చేయగలరని ప్రార్థిస్తున్నాము.పరువుకు భంగం కలిగేలా బ్రోకర్ అంటూ వ్యాఖ్యలు చేయడమే గాక ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొడుతూనిత్యం అలజడి రేపేందుకు ప్రయత్నిస్తున్న కృష్ణ మురళిపై చట్టపరమైన చర్యలు తీసుకోవలసినదిగా మనవి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరుశురాం, బీసీ నాయకులు ఎండి నాగభూషణం ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు పరచండి

**-పరిశ్రమలు ఏర్పాటు చేసి,ఉద్యోగావకాశాలు కల్పించండి.**

**- ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి భరత్‌ను కలిసి విన్నవించిన మాజీ ఎమ్మెల్సీ గుండు మల,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.**

మడకశిర, మేజర్ న్యూస్: నియోజక వర్గ వ్యాప్తంగా విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేసి,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కలసి పరిశ్రమల శాఖ మంత్రి భరత్ ను విన్నవించారు. బుధవారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి భరత్ ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ,గతం లో గుండుమల పర్యటనలో సీఎం చంద్రబాబు నాయుడు నియోజక వర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీలలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పరిశ్రమల శాఖ మంత్రి భరత్ ను విన్నవించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పరిశ్రమలు విరివిగా ఏర్పాటు చేయాలన్నారు.,అదే విధంగా మండల పరిధిలోని ఆర్ అనంతపురం దగ్గర పరిశ్రమలపై1600 ఎకరాల భూ సేకరణ జరిగిందనన్నారు. ఆగళి మండలం గాయత్రి కాలనీ పరిశ్రమలు నెలకొల్పాలని మంత్రి భరత్ ను వారు విన్నవించారు.అదేవిధంగా సీఎం నియోజక వర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీలలో భాగంగా అమరాపురంలో వక్క మార్కెట్ ఏర్పాటు చేయడం, ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పడం వంటి హామీలను



ప్రకటించారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి అభివృద్ధిలో వెనుకబడిన మడకశిర నియోజక వర్గాన్నిఅన్ని విధాలుగా ఆదుకోవాలని మంత్రి భరత్ ను మాజి ఎమ్మెల్సీ గుండుమల, మాజీ మత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కలిసి విన్నవించారు. నియోజకవర్గానికి సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలపై మంత్రి భరత్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే హామీలను నెరవేరుస్తామని పరిశ్రమల శాఖ మంత్రి భరత్ తెలిపారు.

# రాయలసీమ ప్రాజెక్టు పనుల పూర్తికు నిధులు విడుదల చేయాలి

**- ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కెవివి ప్రసాద్, జి ఈశ్వరయ్య**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాయలసీమ జిల్లాల్లో తాగు, సాగునీటి ప్రాజెక్టుల పనుల పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కెవివి ప్రసాద్, జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో ఏపీ రైతు సంఘం రాయలసీమ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల సమావేశం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఏ కాటమయ్య, పీ.జములయ్య, రాష్ట్ర రైతు సంఘం ఆఫీస్ బేరర్స్ జగన్నాథం , గాలి చంద్ర పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలోని సా గునీటి ప్రాజెక్టులకు అవసరమైన అధిక నిధులనుపెంచి తక్షణమే బడ్జెట్ సమావేశాలలో కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల సమస్యలను, రైతాంగ సమస్యల పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ రైతులను విస్మరిస్తున్నదని విమర్శించారు. కాలయాపనవాగ్దానాలతో రాష్ట్ర ప్రభుత్వంముందుకు వెళుతుంది తప్ప రైతులకు ఒరిగిందేమి లేదన్నారు. తుంగభద్ర, పెన్నా, కృష్ణ వర్షాభావం ఎక్కువ అవ్వడంతో నీటి ప్రవాహం పరుగులు తీసినా వీటి ద్వారా వచ్చే లక్షల క్యూసెక్కులునీరు సముద్రపు పాలయిందన్నారు. ఈ నీటిని సముద్ర



పాలు కాకుండా ఒడిసి పట్టుకోవడానికి ఏం మాత్రం ప్రయత్నం చేయలేదన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కాలవలు వెడల్పు చేస్తామంటారే తప్పఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాయలసీమ జిల్లాలోని ప్రాజెక్టులు పరిస్థితి మరియు పంట కాలువల పరిస్థితి చాలా అధ్వానమైన పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ. 20.000 సాయం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో రాయలసీమ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్నప్ప యాదవ్, బెల్లంమహాదేవ, భాస్కర్ రెడ్డి, కమతం కాటమయ్య, సుబ్బారెడ్డి,రాష్ట్ర సమితి సభ్యులు వెంకట రాముడు యాదవ్ ,నరసింహులు, లలితమ్మ ,వెంకటరాముడు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిమ్మయ్య, రామకృష్ణ విటీ రామాంజనేయులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో కానరాని సిబ్బంది..

**- సచివాలయంలో సిబ్బంది లేకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనం**

**- సిబ్బంది ఇష్టానుసారంగా పనితీరు**

**- మండిపడుతున్న గ్రామీణ ప్రజలు**

గాండ్లపెంట , మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి గ్రామ సచివాలయ వ్యవస్థలో భాగంగా పెద్ద ఎత్తున ప్రభుత్వ అధికారుల తో ప్రజలకు ప్రభుత్వ పథకాలను నేరుగా అందించేందుకు పెద్ద ఎత్తున ప్రభుత్వ కొలువులు నెలకొల్పి పెద్ద ఎత్తున జీతభత్యాలను సచివాలయ సిబ్బంది అందిస్తోంది. సచివాలయ ఉద్యోగులు కార్యాలయంలో ఎక్కడ కానరాక పోవడం మాత్రం,సమయపాలన లేకపోగా నిర్లక్ష్య ధోరణితో ప్రజలకు అందుబాటులో లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సిబ్బంది పనితీరు ఇష్టానుసారంగా ఉండడానికి కారణం స్థానిక ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి పర్యవేక్షణ లోపమే అని స్థానికులు విమర్శిస్తున్నారు. ఎంపీడీవో గా ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు తనిఖీ చేయకపోగా పలు రకాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లిన సంబంధిత ఉద్యోగులపై తగు చర్యలు తీసుకోవడం లో ఆయన నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని పలువురు పలువురు ఆరోపిస్తు న్నారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామ



సచివాలయాల సిబ్బంది పనితీరు అగమ్య గోచరంగా మారింది. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ అధికారులు విధులు సరైన మార్గంలో నిర్వహిస్తారని ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వలన సచివాలయ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికుల ఆరోపణ. మండలంలోని కురుమామిడి సచివాలయం నందు గత నాలుగు రోజుల నుండి సిబ్బంది అందుబాటులో లేరని, నాలుగు రోజుల నుంచి సచివాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్ననని స్థానిక రైతు వాపోయారు.

ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి ని సంబంధిత సమస్య పై వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

# నేటి నుంచి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నేటి నుంచి ఈనెల 27 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ బుధవారం ఒక ప్రకటనలో ద్వారా తెలియజేశారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రధాన గ్రంథాలయంలో 14న బాలల బాలల దినోత్సవం, ప్రారంభ వేడుకలు, 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మాదకద్రవ్యాల పై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, ఐ ఎస్ జి వెంకట రమణయ్యలను స్మరించుట, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, 18న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహణ, 19న మహిళా దినోత్సవం మహిళలకు పోటీలు, రంగవల్లి ల పోటీలు, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు జరుగుతుందని ఆమె తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, విజేతలకు బహుమతులు ప్రధానం ముఖ్య అతిథులతో చేత అందజేయనున్నట్లు సంస్థ కార్యదర్శి తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని పాఠకులకు ఆమె పిలుపునిచ్చారు.



మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలిసి మాజీ ఎమ్మెల్యే ఈరన్న, తనయుడు సునీల్.

మడకశిర, మేజర్ న్యూస్: రాష్ట్ర మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను బుధవారం మాజీ ఎమ్మెల్యే ఈరన్న, తనయుడు సునీల్ విజయవాడలోని తెదేపా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తాజా రాజకీయాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ ఎమ్మెల్యే ఈరన్న, తనయుడు డాక్టర్ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర ప్రవేశపెడుతున్న వక్ఫ్ సవరణ బిల్లును ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యతిరేకించాలని ఇన్సాఫ్" మైనారిటీ నగర ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ కోరారు. "ఇన్సాఫ్" అనంతపురం నగర సమితి ఆధ్వర్యంలో ,స్థానిక జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ పీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని ప్యానెల్, నవంబర్ 25న ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల తొలి వారంలో వక్ఫ్ బిల్లుపై తుది నివేదికను ప్రవేశపెట్టనున్నదన్నారు. 16 మంది ఎంపీలతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ, ఎన్‌డిఏ కేంద్ర ప్రభుత్వానికి కీలక భాగస్వామ్యం అన్నారు. భారతీయ జనతా పార్టీ, కేంద్రంలో తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ' ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు పాత్ర కీలకమైనదన్నారు. కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకత తెలిపితే మోడీ ప్రభుత్వం పరిగణ లోకి తీసుకోవాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. కేరళ ప్రభుత్వం కూడా వక్ఫ్ సవరణ బిల్లుకు తమ వ్యతిరేకత తెలిపిన విషయం అందరికి తెలిసిందే అన్నారు. ఏపీలో మైనారిటీలకు మొన్న జరిగిన బడ్జెట్ సమావేశంలో ముస్లిం మైనారిటీ సంక్షేమం కోసం దాదాపు 4వేల కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించడం హర్షణీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుకు తమ వ్యతిరేకత తెలిపితే మైనారిటీ హృదయాల్లో చంద్రబాబు నాయుడు నిలిచిపోతారన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు అల్లి పీరా , అధ్యక్షులు చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు..

## ఇసుక ట్రాక్టర్ సీజ్... తహశీల్దార్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పట్టణ శివారులో బుధవారం ఎటువంటి అనుమతులు లేకుండా నల్లమాడ మండలానికి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసి పోలీసులకు అప్పగించినట్లు తహసీల్దార్ నారాయణస్వామి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ప్రజలు ఉచితంగా ఇసుక తరలించుకునే వీలు ఉందని, ఇతర ప్రాంతాలకు ఎటువంటి అనుమతులు లేకుండా తరలించడం నేరమని అన్నారు. పట్టణ శివారులో జాతీయ రహదారి పై వెళుతున్న ఇసుక ట్రాక్టర్ ను తనిఖీ చేయగా వారి వద్ద ఇసుక రవాణాకు అవసరమైన ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## ఏపీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారిగా పుల్లయ్య

తనకల్లు, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారిగా మండల పరిధిలోని ముత్యాలవారిపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పుల్లయ్య ఎంపిక తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి పుల్లయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, ఏపీ ఎస్టియు సభ్యులకు నా తోటి ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బడి బాధ్యత భవిష్యత్తు నినాదంతో అన్ని మేనేజ్మెంట్ లో అన్ని కేటగిరీల ఉపాధ్యాయులను కలుపుకొని ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ తో ఉపాధ్యాయ సమస్యలపై శక్తి వంచన పోరాడుతా నన్నారు.



రాష్ట్ర కమిటీ లు ఎన్నిక కాబడిన పుల్లయ్య కి మండల ఉపాధ్యాయులు సిద్దారెడ్డి, ప్రసాద్, నరసింహులు, హరి రావు లతోపాటు పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర పదవి చేపట్టిన పుల్లయ్య ఉపాధ్యాయ సమస్యలపై పోరాడాలని ఉపాధ్యాయుల పక్షపాతిగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ సలహాదారు షరీఫ్‌కు

# ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

-డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజుకు కూడా శుభాకాంక్షలు తెలిపిన దగ్గుపాటి

-విజయవాడలో ఇద్దరు నేతలను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

-పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ చంద్రబాబు ప్రాధాన్యం ఇస్తున్నారన్న దగ్గుపాటి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుడిగా (మైనార్టీ అఫైర్స్) నియమితులైన మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ షరీఫ్ కి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో శాసనమండలి స్పీకర్ గా ఎంతో హుందాగా వ్యవహరించడంతో పాటు పార్టీ కోసం ఆయన చేసిన సేవలు ఎవరూ మర్చిపోలేదని దగ్గుపాటి అన్నారు. అలాంటి వ్యక్తికి ముఖ్యమంత్రి చంద్రబాబు తగిన స్థానం కల్పించారన్నారు. మరోవైపు శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజుకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. వైద్యశాఖ మంత్రి సత్య కుమార్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, నందికొట్కూరు ఎమ్మెల్యే జై సూర్యలతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రఘురామకృష్ణం రాజుతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. రఘురామకృష్ణం రాజు అందరితో ఎంతో సరదాగా మాట్లాడుతూ గడిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో పోరాటం చేసిన వారిలో రఘురామకృష్ణం రాజు చాలా ముఖ్యులని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఆయన్ని జైలుకు పంపి హింసించినా.. న్యాయం వైపు నిలబడ్డారని.. ప్రభుత్వ తప్పిదాలను ఎండగట్టారన్నారు. అలాంటి వ్యక్తికి ఈ ప్రభుత్వంలో మంచి గౌరవం లభించిందని దగ్గుపాటి అన్నారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు తగిన ప్రాధాన్యం కల్పిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం

-బోధనకు ఆటంకం కలిగించొద్దు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నిత్యం ఉపాధ్యాయులు బోధనేతర పనులతో సతమతమవుతూ బోధనకు దూరమౌతున్నారని తెలిపారు. రకం˘కాల యాపులు డిజిటల్ పనుల వలన బోధన కుంటుపడుతుందని తెలిపారు. ఉపాధ్యాయుడు పాఠశాల లో వచ్చిన వెంటనే ఫేషియల్ అటెండె నెన్స్, విద్యార్థుల హాజరు కు సంబంధించి వివరాలు యాప్ లో నమోదు చేయాలన్నారు. విద్యార్థుల హాజరును ఉదయం 9.30 లోపు యాప్లో నమోదు చేయాల్సి ఉంది. ఇది ముగిసిన తర్వాత మరుగుదొడ్ల ఇన్ఫెక్షన్ ఫామ్ పూర్తి చేసి సబ్మిట్ చేయాల్సి ఉందని, మరుగుదొడ్లకు సంబంధించిన ఫొటోలను సమీప సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, స్కూలు అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉన్నా , అధిక శాతం పాఠశాలల్లో ఆ పని కూడా ఉపాధ్యాయులే చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. మరోవైపు అపార్ ఐడీలు సృష్టించమని ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావడం సరికాదని తెలిపారు. ఆపార్ కార్డు జారీ ప్రక్రియలో ఆధార్ వివరాలు, స్కూల్ రికార్డుల్లో ఉన్న వివరాలు సరి పోలక పోవడంతో ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఆధార్ వివరాలు అప్డేట్ కోసం తల్లిదండ్రులు, పిల్లలు ఆధార్ సవరణ కేంద్రాలు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. విద్యార్థుల ఆధార్ వివరాలు సరిదిద్దుకునేందుకు ప్రతి ఉన్నత పాఠశాలలో ఆధార్ సవరణ కేంద్రాలను ఏర్పాటు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీప్రసాద్, మండల ప్రధాన బాధ్యులు శ్రీనివాసులు, ఎన్ వి ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆశయ సాధనకు ప్రణాళికలు రూపొందించాలి

-ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రజల భవిష్యత్తు అవసరాల గుర్తించి, మౌలిక వసతుల కల్పన, గ్రామాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మండల, గ్రామ, అభివృద్ధి ప్రణాళికల రూపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరేలా ప్రణాళికలు రూపొందించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామీణులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు ఎంపికను గ్రామసభల ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పారిశుద్ధ్య పనులు, స్వచ్ఛమైన తాగునీరు సరఫరా, వైద్య సేవలు, వీధి దీపాలు, మురుగు కాలువలు ఏర్పాటు వంటి పనులు చేపట్టడం జరుగుతుందని, గ్రామాల ప్రస్తుత గత, ప్రస్తుత పరిస్థితి గుర్తించి వారి భవిష్యత్తు అవసరాలు తీర్చే ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. వీటి పైన ప్రభుత్వ ఆశయ సాధనకు చేపట్టాల్సిన కార్యక్రమాలు గురించి వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామసభల ద్వారా గుర్తించిన పనులు నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. తద్వారా ప్రాధాన్యత క్రమంలో పనులు కు అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్, మండల ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, పంచాయతీ సెక్రటరీ మంజుల, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




### 57వ జాతీయ గ్రంథాలయ

# వారోత్సవాలను జయప్రదం చేయండి

- గ్రంథాలయాధికారి ఆర్ మల్లికార్జున

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు శాఖా గ్రంథాలయము నందు ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు 57వ జాతీయ గ్రాంథాలయ వారోత్సవములను జయప్రదం చేయాలని గ్రంథాలయాధికారి ఆర్ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 14 వ తేదిన బాలల దినోత్సవము, 15 వ తేదిన పుస్తక ప్రదర్శన, 16వ తేదిన గ్రాంథాలయం ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డా యస్.ఆర్.రంగనాథన్, పొతురి నాగభుషనం, అయ్యంకి వెంకటరమణయ్య మెదలగువారిని స్మరించుట, 17వ తేదీన కవి సమ్మేళనము, సెమినార్లు, రచయితల సందేశములు 18వ తేదీన పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ, మరియు క్రీడల పొటిలు, 19 వతేదిన మహిళ దినోత్సవం, 20 వ తేదిన డిజిటల్ గ్రాంథాలయముల పై విధ్యార్థిని, విధ్యార్థులకు అవగాహన మరియు గెలుపొందిన విధ్యార్థిని, విధ్యార్థులకు బహుమతులను ప్రాధానం చేయడం, జాతీయ గ్రాంథాలయ వారోత్సవముల ముగింపు కార్యాక్రమం నిర్వహిస్తున్నామని, కావున పాఠశాల విధ్యార్థిని, విధ్యార్థులు, గ్రాంథాలయ పాఠకులు మరియు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలన్నారు.

## మైదుగోళం చెరువు వేలం పాట

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మైదుకూరు గ్రామంలో చెరువులో చేపలు పెంచుకొనుటకు వేలం పాట నిర్వహిస్తామని ఈఆర్‌డిఓ ఆనంద్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాట గురువారం ఉదయం 11 గంటలకు వేలము వేయబడును, కాబట్టి ఆసక్తి గలవారు ధర వత్తు సొమ్ము 5000 వేల రూపాయలు చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొనడం జరిగింది.

## మాదిగలందరూ ఈనెల 15న అనంతపురం తరలి రండి

-జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గంగాధరప్ప



**హిందూపురం మేజర్ న్యూస్:-** మాదిగ దండోరా ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు ఆర్ జె ప్రకాష్ ఈనెల 15న అనంతపురంలో జరిగే మాదిగల ఆత్మీయ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని ,ఈ కార్యక్రమానికి మాదిగలందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గొల్లాపురం గంగాధరప్ప ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంగాధరప్ప మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం కె ఎస్ బాబు ఎన్నో పోరాటాలు చేశారని ఆయన ఆశయానికి అనుగుణంగా ఆర్ జె ప్రకాష్ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం కోసం ఊపిరి పోసి సుప్రీం కోర్ట్ న్యాయ స్థానం దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది అన్నారు. ఇటీవల అత్యున్నత సుప్రీం కోర్ట్ న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణకు సమ్మతించడం హర్షించదగ్గ విషయమని సుప్రీంకోర్టు తీర్పు అనంతరం మొట్టమొదటిసారి ఎమ్మార్పీఎస్ ఉద్యమ వీరుడు ఆర్ జె ప్రకాష్ ఈనెల 15న అనంతపురం వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగలందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## దోమల నియంత్రణకు ఫాగింగ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీలో దోమల నియంత్రణకు పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు బుధవారం ఫాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా మాట్లాడుతూ పంచాయతీలో దోమలు వ్యాప్తి చెందకుండా.. ప్రజల విష జ్వరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యల్లో భాగంగా ఫాగింగ్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సర్వర్ మొరాయింపుతో ఖాతాదారుల ఇబ్బందులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** బ్యాంకుల కార్యకలాపాలకు అవసరమైన సర్వర్ గత రెండు రోజులుగా మొరాయించడంతో బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు. మండల కేంద్రంలోని నాలుగు బ్యాంకుల్లో మంగళవారం నుంచి సర్వర్ పని చేయక పోవడం తో ఆర్థిక లావాదేవీలు ఆగిపోయాయి. బ్యాంకులు, ఏటీఎంలు పనిచేయకపోవడంతో నగదు బదిలీ, స్వీకరణ సంధించిపోయాయి, అత్యవసరమైన చెల్లింపులు, నెల కంతులు చెల్లించాల్సిన రుణ గ్రహీత లు, బ్యాంకుల్లో దాచుకున్న సొమ్ము తీసుకోవడానికి వచ్చిన వృద్ధులు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. బ్యాంకుల ఆవరణలో వేచి ఉండి ఖాతాదారులు ఉసూరుమంటూ ఇళ్లకు వెళ్లిపోయారు. కొన్ని బ్యాంకులలో సర్వర్ పనిచేయడం లేదని నోటీసు బోర్డులు అతికించడం జరిగింది.

# బ్లాక్ స్పాట్స్ తనిఖీ చేసి రోడ్డు ప్రమాదాల కట్టడికి చర్యలు తీసుకోండి

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్ - గడచిన 24 గంటల్లో జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన కార్యక్రమాలు, దాడులు, వివరాలు...**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది నిన్నటి నుండీ బుధవారం వరకు పేకాట, మట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎం.వి. కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్స్ ను తనిఖీ చేశారు. జిల్లాలో ఉన్న బ్లాక్ స్పాట్స్ ను ఆయా పోలీసు అధికారులు సందర్శించారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఆయా ప్రాంతాలలో చేపట్టాల్సిన మరియు అవసరమైన చర్యలను గుర్తించారు. సైన్ బోర్డులు, కాషన్ బోర్డులు, రోడ్ బేరియర్స్, స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, క్యాట్ ఐస్, బ్లింకింగ్ స్టడ్స్, కన్వెక్స్ మిర్రర్ ...వీటిల్లో ఏవి అవసరమో గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 586 కేసులు నమోదు చేశారు. రూ. 1,38,905/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 90 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 14 కేసులు నమోదు చేశారు. ఉరవకొండ యు.పి.ఎస్



పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి రెండు వేర్వేరు కేసులు నమోదు చేశారు. 11 మందిని అరెస్టు చేసి రూ. 34,800/- నగదు స్వాధీనం చేసుకున్నారు. గుత్తి యుపిఎస్ పోలీసులు మట్కా రాస్తున్న ఒకర్ని అరెస్టు చేసి రూ. 4,500/- నగదు సీజ్ చేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 98 మందిని తనిఖీలు చేసి ఆరుగుర్ని పోలీసు స్టేషన్లకు తరలించారు. రాత్రి వేళ ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 176 ఏటిఎం సెంటర్లను తనిఖీ చేశారు.

# యుక్త వయసులో పెరుగుతున్న చక్కెర వ్యాధి

## నవంబర్ 14న అంతర్జాతీయ మధుమేహ వ్యాధి దినోత్సవం

## డాక్టర్. వైభవ్ కన్సల్టేంట్ ఇంటర్నల్ మెడిసిన్ కిమ్స్ సవీర, అనంతపురం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మధుమేహం (షుగర్ వ్యాధి) ఇది రోజు రోజుకూ విస్తరిస్తోంది. వయసుతో సంబంధం లేకుండా సోకుతోంది. అయితే దీన్ని విస్మరిస్తే ప్రాణాలమీదకు వస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధి పట్ల అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలతో అవగాహన కార్యక్రమాలు చేపడుతారు. ఈ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడం, పరీక్షలు చేయించుకోకపోవడంతో సమస్య మరింత జటిలమవుతోంది. మందులు వాడకపోవడం, జాగ్రత్తలు పాటించకపోవడంతో ప్రమాదకరంగా మారుతోంది. ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకొని వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలి. చక్కెర వ్యాధి... ఈ వ్యాధికి పేరులోనే చక్కెర... కానీ దాని ఫలితమంతా ఎంతో చేదు. ఆ వ్యాధి వస్తే చక్కెరకు ఇక దాదాపుగా దూరమైపోయినట్టే. మధుమేహ సమస్య ప్రజల్లో రోజురోజుకూ పెరిగిపోతోంది. సుమారు 25 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నట్టు అంచనా.



### వ్యాధి నిర్ధారణ

మధుమేహ వ్యాధిని రక్త, మూత్రపరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు. సాధారణంగా రక్తంలో చక్కెర శాతం 80 నుంచి 140 మి.గ్రా వరకు ఉంటుంది. ఇంత కన్నా ఎక్కువ ఉంటే చక్కెర వ్యాధి ఉన్నట్లే. ఖాళీ కడుపుతో ఉన్నప్పుడు చక్కెర శాతం 60 నుంచి 100 ఎంజీ / డీఎల్, తిన్న తరువాత 90 నుంచి 140 ఎంజీ / డీఎల్ ఉండాలి. ఇంతకన్నా ఎక్కువ ఉంటే చక్కెర వ్యాధి ఉన్నట్టే ఈ పరీక్ష ద్వారా కచ్చితంగా వ్యాధిని నిర్ధారించవచ్చు.

### వ్యాధి లక్షణాలు

అతిగా మూత్రం రావడం, అతిగా దాహం వేయడం, అతిగా ఆకలి వేయడం. డయాబెటిస్ రెండు రకాలు కాగా, మొదటి రకం డయాబెటిస్‌లో ఈ లక్షణాలు త్వరగా కనిపిస్తాయి. రెండో రకంలో మాత్రం వ్యాధి లక్షణాలు చాలా నెమ్మదిగా మొదలవుతాయి, ఒక్కో సారి ఈ లక్షణాలేమీ కనిపించకపోవచ్చు కూడా. మొదటి రకం డయాబెటిస్ వల్ల కొద్ది సమయంలోనే గుర్తించదగిన బరువు తగ్గడం (మామూలుగా తిన్నా, అతిగా తిన్నా కూడా), అలసట కలుగుతుంటాయి. ఒక్క బరువు తగ్గ డం తప్ప మిగతా అన్ని లక్షణాలు, సరిగా నియంత్రణలలో లేని రెండవ రకం డయా బెటిస్ రోగులలో కూడా కనిపిస్తాయి.

### చక్కెర నిల్వలు తగ్గిపోవడానికి కారణాలు

- ఆహారం సరిగా తీసుకోకపోవడం, ఉపవాసాలు చేయడం.
- అనారోగ్యంగా ఉన్నప్పుడు అవసరానికి మించి వ్యాయామం, శారీరక శ్రమ చేయడం. - నొప్పి నివారణ మందులు విచక్షణారహితంగా తీసుకోవడం. - ఇన్సులిన్, యాంటీ డయాబెటిక్ మందులు ఎక్కువ మోతాదులో తీసుకోవడం. - అధికంగా మత్తు పానీయాలు తీసుకోవడం.చక్కెర శాతం తగ్గినప్పుడు కనిపించే లక్షణాలు - ఈ లక్షణాలు ప్రతీ మనిషికి మారుతుంటాయి. ఒకే మనిషిలో విభిన్న లక్షణాలు కనిపిస్తుంటాయి.
- అతి ఆకలి, అతి చెమట, మూర్ఛపోవడం, బలహీనత, ఎక్కువగా గుండె కొట్టుకోవడం - పెదవులకు తిమ్మిరి పట్టడం, చూపు మసకబారడం. - తలనొప్పి, చేసే పనిపై శ్రద్ధ లేకపోవడం. తికమక పడడం. అలసిపోవడం, బద్ధకం మొదలైనవి.

### జాగ్రత్తలు తప్పనిసరి

మధుమేహాన్ని విస్మరిస్తే చాలా ప్రమాదకరం. ప్రస్తుతం యువకుల్లో కూడా కూడా మధు మేహం విస్తరిస్తోంది. అయితే 30 సంవత్సరాలు దాటిన వారు ఆరు నెలలు లేదా సంవత్సరానికి ఒకసారైనా మధుమేహ పరీక్షలు చేయించుకోవాలి. చక్కెర శాతం ఎక్కువగా ఉన్నట్టు తెలితే జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు మందులు వాడాలి. అప్పుడే చక్కెర శాతాన్ని నియంత్రణలో ఉంచుకోగలుగుతాం.

- రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. తద్వారా శరీరం బరువు పెరగకుండా చూసుకోవాలి.
- భోజనానికి అరగంట ముందు మాత్రలు వేసుకోవాలి. వాటిని ప్రతిరోజూ సరైన సమయంలోనే వేసుకోవాలి. సమయపాలన లేకపోతే మందులు వేసుకుంటున్నా శరీరంలో ఒక అపసవ్య స్థితి ఏర్పడుతుంది.
- ప్రతి రోజూ ఒక నిర్ణీత సమయంలోనే భోజనం చేయాలి.
- ఇన్సులిన్ వేసుకోవడంలోనూ కాలనియమాన్ని పాటించాలి.
- మధుమేహంలో కాళ్లల్లో స్పర్శజ్ఞానం పోయిందన్న విషయం చాలాకాలం వరకు తెలియదు. అందుకే వారు ఏటా ఒకసారి పాదాల్లో స్పర్శ ఎలాఉందో తెలుసుకోవాలి. స్పర్శ లేకపోతే ప్రతి ఆరుమాసాలకు వీలైతే మూడు మాసాలకు ఒకసారి పరీక్ష చేయించాలి.

-పాదాల మీద చర్మం కందిపోవడం, గాయాలు, పుండ్లు, ఆనెలు ఏమైనా ఉన్నా యేమో గమనించాలి. - ఇన్‌ఫెక్షన్లతో కాళ్లకు చీము పడితే చాలా తీవ్రమైన విషయంగా పరిగణించాలి. డాక్టర్ సలహాతో యాంటీబయాటిక్స్, అవసరమైతే ఇన్సులిన్ తీసుకోవాలి.- మధుమేహం ఉన్న వారికి మూత్ర పిం డాలు దెబ్బతినే అవకాశం ఉంది. దీనివల్ల మూత్రంలో ఆల్బుమిన్ అనే ప్రొటీన్ విసర్జించబడుతుంది. అంతిమంగా ఇది కిడ్నీ దెబ్బ తినడానికి దారి తీస్తుంది. అందుకే ప్రతి మూడు మాసాలకు, ఆరు మాసాలకు పరీక్ష చేసి మూత్రంలో ఆల్బుమిన్ ఉందా లేదా కనుగొనాలి.- ధాన్యాలు, పిండిపదార్థాలు తగ్గించి పీచు పదార్థాలు అధికంగా ఉండే కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి.

చక్కెర శాతం తగ్గినప్పుడు..ఈ పరిస్థితి కన్పించగానే రక్తంలోని చక్కెర నిల్వల స్థితి పెంచాలి. 3, 4 చెంచా చక్కెర లేదా గ్లూకోజ్ తీసుకోవాలి - వ్యాధిగ్రస్తులు ఎప్పుడూ కొంత చక్కెర లేదా గ్లూకోజ్ దగ్గర ఉంచుకోవాలి.- అపస్మారక స్థితి వస్తే వెంటనే వైద్యశాలకు తరలించాలి.



# ఎస్సీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భారీ నిధులు

## - రూ. 18,000 కోట్ల కేటాయింపుపై హర్షం

## - ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఎమ్మెల్యే సునీతమ్మకు , అంబేద్కర్ చిత్రపటాలకు పాలాభిషేకం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఎస్సీ సంక్షేమానికి భారీగా రూ. 18,000 కోట్ల బడ్జెట్ కేటాయించడం అభినందనీయమైన చర్య. గతంలో ఎస్సీల అభివృద్ధి కోసం సరైన చర్యలు తీసుకోలేకపోయినప్పటికీ, ఈ ప్రభుత్వం ఎస్సీ సంక్షేమం కోసం భారీ నిధులను కేటాయించడం ఎంతో ప్రశంసనీయంగా ఉంది. ఈ కేటాయింపుతో ఎస్సీ ప్రజల జీవితాల్లో అభివృద్ధి కాంక్షను సాకారం చేసే అవకాశం ఇస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ ముత్యాలప్ప మరియు మండల కార్యదర్శి చర్మల రాము పలు కార్యక్రమాలను నిర్వహించారు. స్థానికంగా ధర్మవరపు మురళి సూచనల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే సునీతమ్మ, మహనీయులైన అంబేద్కర్ వారికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజలలో విశేష ఉత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, మండల ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, గోనుపట్ల శీనా, రాప్తాడు సర్పంచ్ తిరుపాలు తదితరులు పాల్గొన్నారు. వారు ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల తమ మద్దతు తెలిపారు. అలాగే గంగలకుంట సత్యప్ప, గంగలకుంట కిష్టా, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రతినిధి గంజి నరేష్, టీడీపీ నాయకుడు రామినేపల్లి లక్ష్మన్న, వంశీ కృష్ణ, స్వాతంత్ర కుమారి, మారురు స్టోర్ డీలర్ నాగరాజు, రాప్తాడు స్టోర్ డీలర్ రవి, రామినేపల్లి శేఖర్, పోతులయ్య, గోలపల్లి కదిరెప్ప తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వంపై తమ కృతజ్ఞతను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మరింత మంది నాయకులు, కార్యకర్తలు హాజరై పాలు పంచుకున్నారు.

# మందకృష్ణ మాదిగ ఆత్మీయ సభను విజయవంతం చేయండి'

**- యల్లప్ప గారి గంగాధర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదిగ ఉద్యోగుల సమైక్య**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఈ నెల( నవంబర్ )16 వ తేదీన అనంతపురం పట్టణంలో లలిత కళ పరిషత్ నందు మాన్య మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథి గ జరుగు అనంత పురం ఉమ్మడి జిల్లా మాదిగ ల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయాలనీ ఎస్సీ లలో ఉన్న59 కులాలకు సమన్యాయం జరగాలని గత 30 సంవత్సరాలుగా అనేక రకాల ఉద్యమాల ద్వారా నిబద్ధత ,నిజాయితీతో మంద కృష్ణ మాదిగ పోరాటం చేయడం వల్ల ఇటీవల ఆగస్టు ఒకటో తేదీన భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను ఏ రాష్ట్రాలకు ఆ రాష్ట్రాలు అక్కడి పరిస్థితులు డిమాండ్ ను బట్టి సామాజిక న్యాయం దృక్పథంతో ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పునిచ్చిన తర్వాత మొదటిసారిగా మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ అనంతపురం ఉమ్మడి జిల్లా పర్యటనకు వస్తున్నారని ఈ సందర్భంలో అనంతపురం ఉమ్మడి జిల్లాలోని మాదిగ మరియు ఉపకులాలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పోరాటాలు చేస్తూ సాధించి పెట్టిన ఘనత మంద కృష్ణ మాదిగకే దక్కిందని ఇదంతా నగ్న సత్య మని ప్రకటనలో తెలిపారు .

# తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రం లో ని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం విద్యార్థులకు ఐడి ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పరీక్షల ఫీజు కట్టుకోవడం స్టడీ అవర్స్ పెట్టుకోవడంపై అవగాహన ప్రిన్సిపాల్ ఎం రాజగోపాల్ కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సిబ్బంది కె గంగాధర రామాంజినేయులు వన్నూరు స్వామి సావిత్రమ్మ మీనాక్షి విద్యార్థుల పాల్గొన్నారు.



## పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై

# విజలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

**– 261 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం కేసు నమోదు..**

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురము ప్రాంతీయ నిఘా అమలు అధికారి అయిన వైబిపిటిఏ ప్రసాద్ వారి ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులతో కలసి విజలెన్స్ అధికారులు అనంతపురము జిల్లా, రాప్తాడు మండలం, మరూరు టోల్ ప్లాజా జాతీయ రహదారి 44 హైవే ప్రక్కన వాహన తనిఖీ చేసి బంగారుపేట, కర్ణాటక రాష్ట్రానికి అక్రమ రవాణా చేస్తున్న 261 క్వింటాళ్ల (520 బ్యాగ్స్) బియ్యాన్ని ఏపీ02 టి ఈ 5655 నెంబర్ గల అశోక్ లెయలాండ్ లారీను జప్తు చేసి ఈసీ యాక్ట్,1955 నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకొను నిమిత్తం రెవిన్యూ అధికారి రాప్తాడు సి ఎస్ డి టి కి స్వాధీనం చేశారు. తదుపరి నిందితులు డోన్ పట్టణానికి చెందిన లారీ డ్రైవర్ కే.శ్రీనివాసులు, లారీ ఓనర్ మౌలాలి, కర్నూలు పట్టణంలో భాస్కర్ నగర్ కు చెందిన దిలీప్ ( పిడిఎస్ బియ్యం ఓనర్, మహాలక్ష్మి ట్రేడర్స్ రైస్ మిల్ యజమాని) లపై రాప్తాడు



పోలీసు స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. సిఐ ఎస్. జమాల్ బాష, డి సి టిఓ బి. సురేష్, సి ఎస్ డి టి సి. జ్యోతి, రాప్తాడు మండలం సిబ్బంది పాల్గొన్నారు.

## టిసి వరుణ్‌కు అహుడ చైర్మన్ రావడం హర్షనీయం

### జనసేన నగర కార్యదర్శి కె విశ్వనాథ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టీసీ వరుణ్ కు అనంతపురం హిందూపురం డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవి రావడం హర్షనీయమని జనసేన నగర కార్యదర్శి కె. విశ్వనాథ్ అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో అహుడా పాత్ర ఎంతో కీలకమైనదని, అలాంటి సంస్థకు చైర్మన్ గా టీసీ వరుణ్ సమర్థవంతంగా పనిచేస్తారన్నారు.



టిసి వరుణ్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని విశ్వనాథ్ ఆకాంక్షించారు.

## అయ్యప్ప మాలధారుల సౌకర్యార్థం అన్నదానం

### – ఆలయ ధర్మకర్త సింగారెడ్డి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్:అయ్యప్ప స్వామి మాలధారులు, శివమాల దారుల సౌకర్యార్థం స్థానిక శ్రీ పంచ గిరీష అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 15వ తేదీ కార్తీక పౌర్ణమి నుండి జనవరి 15 వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త సోమగట్ట సింగారెడ్డి స్వామి తెలిపారు . గత 18 సంవత్సరాలుగా స్థానిక దేవాలయంలో అయ్యప్ప మాలధారుల, శివమాల ధారుల సౌకర్యార్థం గ్రామ పెద్దలు, భక్తాదులు, దాతల ఆర్థిక సాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని, ప్రస్తుతం నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమానికి దాతలు చేయుచు నందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నీటి పారుదల శాఖ మంత్రి

# నిమ్మల రామానాయుడిని కలసిన ఎమ్మెల్యే జేసీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్** : నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి సచివాలయం నందు బుధవారం మర్యాదపర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మంత్రి తో తాడిపత్రి నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పెండెకల్లు రిజర్వాయర్ దిగువ ఉన్నటువంటి పూర్తి కానీ కాలువలను త్వరితిగతిన పూర్తి చేసేవిధంగా చూడాలని కోరారు. ఈ కాలువలు పూర్తి అయితే పెండేకల్లు మొదలుకొని తాడిపత్రి మండలం బోడాయి పల్లి గ్రామం వరకు సాగునీరు అందించవచ్చునని మంత్రికి వివరించారు. మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందిస్తూ వాటికి ఉన్న అడ్డంకులను తొలిగించేలా



చర్యలు తీసుకుంటామని అన్నారు.

### సింగనమలలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి బుధవారం సింగనమల నియోజకవర్గం లో పర్యటించారు. అనంతరం ఆయన సౌత్ కెనాల్ కి నీరు వచ్చే తుంపెర సెటర్ వద్ద టీడీపీ నాయకులు, అనుచరులతో కలిసి పర్యటించి అక్కడ నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్నటి వంటి ముళ్ల పొదలు మరియు పూడిక తీత తొలగించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సౌత్ కెనాల్ ప్రవాహంతో పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతల పల్లి, బొప్పేపల్లి చెరువులకు సాగునీరు అందించవచ్చు అని అన్నారు.

## భక్తిశ్రద్ధలతో మారెమ్మ విగ్రహ పున ప్రతిష్ట

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పూజారి నాయక్ తండాలో బుధవారం గ్రామ దేవత శ్రీదేవి మారెమ్మ అమ్మవారి పునః ప్రతిష్ట కార్యక్రమానికి పలు తండాలకు చెందిన గిరిజనులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గత మూడు రోజులుగా వేద పండితులు రాజేంద్ర ప్రసాద్ శర్మ, వేదముట్టి రఘునాథ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హెూమం, ప్రాణ ప్రతిష్ట నవగ్రహ ఆరాధన గణపతి, నవగ్రహ, మృత్యుంజయ హెూమం నిర్వహించారు. రెండో రోజు గ్రామోత్సవం నిర్వహించారు. 13వ తేదీన అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఆయు



హెూమం పూర్ణాహుతి పూజలు చేశారు. దాత అర్జున్ నాయక్ ,పొడరాళ్ల పల్లి, రామస్వామి తండా, పూజారి తండా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పలు గిరిజన తండాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అహూడా చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన వరుణ్‌కు శుభాకాంక్షలు

### – నియోజక వర్గ చిరు,పవన్ అభిమాన సంఘం అధ్యక్షుడు వెంకటేష్ గుప్తా

**మడకశిర, మేజర్ న్యూస్:** అహుడ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వరుణ్ కు శుభాకాంక్షలని వెంకటేష్ గుప్తా తెలిపారు. అహూడ చైర్మన్ గా ఎన్నికై మొదటిసారి అనంతపురం జిల్లాకు విచ్చేస్తున్న అనంతపురం జిల్లా అధ్యక్షులు అహు డా చైర్మన్ వరుణ్ కు ఘన స్వాగతం పలుకుతూ, గురువారం గుత్తిలో సుంకులమ్మ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన స్వాగత మహెూత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు , పట్టణ కమిటీ సభ్యులు, జనసైనికులు ,వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నియోజక వర్గ చిరు, పవన్ అభిమాన సంఘం అధ్యక్షుడు వెంకటేష్ గుప్తా తెలిపారు.



## గ్యాస్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలో ని పలు జిల్లా ఉన్నత పాఠశాలలో గ్యాస్ వినియోగంపై ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పుట్టపర్తి ఉన్నత పాఠశాలలోని ఎనిమిది తొమ్మిది పది తరగతులు చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించి అనంతరం వారిని గ్రూపులుగా ఏర్పాటు చేసి గ్యాస్ వినియోగంపై పలు ప్రశ్నలు వేసి వారిలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. గ్యాస్ వినియోగంపై రూపొందించిన వీడియోను వారు తిలకించారు. అనంతరం విద్యార్థుల ప్రశ్నలకు నిర్వాహకులు సమాధానాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు రాజీవ్, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

